

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ, చిత్రంలో జేసీ నవీన్ తదితరులు



గిలకలదిండి హార్బర్ అభివృద్ధి పనుల్లో తీవ్ర అలసత్వం కనిపిస్తోంది. రూ.360 కోట్ల అంచనాలతో 2021లో పనులు చేపట్టిన కాంట్రాక్టు సంస్థ 2023 మార్చి నాటికి పూర్తి చేస్తామని ఒప్పందం చేసుకుంది. 2025వ సంవత్సరం మరో నెల రోజుల్లో పూర్తవుతున్నా పనులు మాత్రం ఇంకా ఓ కొలిక్కిరాలేదు. బోట్ల రాకపోకలకు అనుకూలంగా ఉండేందుకు చేపట్టిన సముద్ర ముఖద్వారం పనులు అసంపూర్తిగానే ఉన్నాయి. భవనాల నిర్మాణం పునాది నుంచి శ్లాబ్ వరకు వివిధ దశల్లో నిలిచిపోయాయి. ఏళ్ల తరబడి వసతులు సమకూరక మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



గిలకలదిండి హార్బర్‌లో అసంపూర్తిగా నిలిచిన వివిధ భవనాల నిర్మాణాలు

అలసత్వం

గిలకలదిండి హార్బర్‌లో ఎక్కడి పనులు అక్కడే

- రూ.360 కోట్ల అంచనాలతో 2021లో పనులు ప్రారంభం
- 2023లో పూర్తి చేయాలని ఒప్పందం
- 2025వ సంవత్సరం పూర్తవుతున్నా కొలిక్కి రాని పనులు
- అసంపూర్తిగానే సముద్ర ముఖద్వారం పూడిక తీత
- పునాది దశలోనే ఇంకా పలు భవనాలు
- వసతుల్లేక ఇబ్బంది పడుతున్న మత్స్యకారులు
- 15 నెలల్లో పూర్తి చేస్తామని గతంలో మంత్రి రవీంద్రకు కాంట్రాక్టర్ హామీ
- అయినా మొక్కుబడిగా సాగుతున్న పనులు

ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం: గిలకలదిండి హార్బర్ పనులు 2021, మార్చిలో రూ.360 కోట్ల అంచనాలతో ప్రారంభమయ్యాయి. పనులను 2023, మార్చి నాటికి పూర్తి చేయాలని నాడు ఒప్పందం కుదిరింది. కానీ కాంట్రాక్టరు, సబ్ కాంట్రాక్టర్లు పనులను సక్రమంగా చేయకపోవడం, గత ప్రభుత్వం బిల్లులు మంజూరులో చేసిన జాప్యం వల్ల ఈ హార్బర్ పనులు కొంతకాలం పాటు నిలిచిపోయాయి. ఆ తర్వాత మళ్లీ పనులు ప్రారంభించినా తగినంత మంది సిబ్బంది, కార్మికులు, యంత్రాలను ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్ తీవ్ర జాప్యం చేస్తున్నాడని విమర్శలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లో గిలకలదిండి పర్యటనకు మంత్రి కొల్లు రవీంద్ర వచ్చారు. జరుగుతున్న పనుల గురించి ఆరా తీశారు. ఆ సమయంలో 15 నెలల వ్యవధిలో పనులు పూర్తి చేస్తామని కాంట్రాక్టు సంస్థకు చెందిన ప్రతినిధులు, అధికారులు మంత్రికి తెలిపారు. ఆ తర్వాత పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇటీవల రాష్ట్ర ఆర్‌అండ్‌బీ, మౌలిక వసతుల ప్రత్యేక కార్యదర్శి టి.కృష్ణబాబు మచిలీపట్నం పోర్టు పనులతోపాటు గిలకలదిండి హార్బర్ పనులను పరిశీలించారు. పనులు సక్రమంగా జరగకపోవడాన్ని గమనించిన ఆయన సకాలంలో హార్బర్ పనులు పూర్తి చేయకుంటే కాంట్రాక్టును రద్దు చేస్తామని కూడా హెచ్చరించారు. అయినా కాంట్రాక్టర్ అలసత్వం చూపుతూనే ఉన్నారు.

అరకొరగానే బ్రేక్ వాటర్ల నిర్మాణం

బోట్లు నిలిపే కొత్తప్లాట్‌ఫాం నుంచి సముద్ర ముఖ ద్వారం వరకు ఉన్న కాల్వను 80 మీటర్ల వెడల్పుతో, 2.50 కిలో మీటర్ల మేర 3.50 మీటర్ల లోతులో పూడికతీత పనులు చేయాల్సి ఉంది. ప్రధాన కాల్వ సముద్రంలో కలిసే ప్రాంతం నుంచి అర కిలోమీటరు దూరం సముద్రంలో కూడా పూడిక తీయాలి. సముద్ర ముఖద్వారం వద్ద దక్షిణం వైపున 1.50 కిలోమీటర్లు, ఉత్తరం వైపున 1.20 కిలోమీటర్ల మేర బ్రేక్‌వాటర్ల నిర్మాణాలు పూర్తి చేయాలి. ఈ బ్రేక్ వాటర్ గోడల నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో చేయలేదు. ఈ రెండు బ్రేక్ వాటర్ల మధ్య 80 మీటర్ల వెడల్పున 3.50 మీటర్ల లోతున పూడిక తీస్తే మిగతా 6లో..

నెలకు 23,500 టన్నుల చేపలు, రొయ్యల ఎగుమతి

గిలకలదిండి హార్బర్ నుంచి 90కిపైగా సోనాబోట్లు, 700లకు పైగా ఫైబర్ బోట్లు చేపల వేటను కొనసాగిస్తాయి. ఇక్కడి నుంచి నెలకు సరాసరిన 23,500 టన్నులకు పైగా చేపలు, రొయ్యలు ఇతర రాష్ట్రాలు, రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు ఎగుమతి అవుతున్నాయి. గతంలో సముద్ర ముఖద్వారం పూడుకుపోవడంతో సముద్రంలోకి చేపల వేటకు వెళ్లే బోట్లు, వేటముగించుకుని తిరిగి వచ్చే బోట్లు రాకపోకలకు అంతరాయం ఏర్పడేది. ముఖద్వారం వద్ద సముద్రపు పోటు సమయంలోనే బోట్ల రాకపోకలకు అవకాశం ఉండేది. ఎన్నో సంవత్సరాలుగా సముద్ర ముఖద్వారం పూడిక తీయాలనే డిమాండ్ బోటు యాజమానులు, మత్స్యకారుల నుంచి ఉంది. ఎట్టకేలకు కేంద్రప్రభుత్వం సహకారంతో సాగరమాల పథకంలో భాగంగా గిలకలదిండి హార్బర్ అభివృద్ధి పనులను రూ.360 కోట్ల అంచనాలతో ప్రారంభించారు.

దిత్వా తుఫానుపై అప్రమత్తంగా ఉండాలి

- జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం
- ధాన్యం గోడౌన్‌లకు తరలించండి
- అధికారులు అందుబాటులో ఉండాలి
- సమావేశంలో కలెక్టర్ బాలాజీ

మచిలీపట్నం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): దిత్వా తుఫాను హెచ్చరికల నేపథ్యంలో రెండు మూడు రోజుల పాటు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశపుహాలులో జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌తో కలిసి తుఫాను ముందస్తు జాగ్రత్తలపై అధికారులతో ఆయన శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దిత్వా తుఫాను ప్రభావంతో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. వరి కోతలు ముమ్మరంగా సాగుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇప్పటికే వరి కోత కోసిన ప్రాంతాల్లో ధాన్యం తడిచిపోకుండా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. మొంథా తుఫాను సమయంలో తీసుకున్న జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. పొలాల్లో ధాన్యం రాశులుగా పోసి ఉంటే రైతులకు టార్పాలిన్‌లను అందజేయాలని ఆదేశించారు. తుఫాను వల్ల ధాన్యం దెబ్బతింటుందనే భయంతో రైతులు ధాన్యం పక్వానికి రాకుండానే కోతలు కోస్తున్నారని, అలా కోయవద్దని వారికి అవగాహన కల్పించాలని సూచించారు. కోత కోసిన ధాన్యం మిల్లులు, మార్కెట్ యార్డులు, పీఏసీఎస్‌లకు చెందిన గోడౌన్‌లకు తరలించేలా ఏర్పాట్లు చేయాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైన చోట్ల డ్రెయినేజీల్లో పూడిక తీసేందుకు యంత్రాలను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లకుండా చూడాలన్నారు. ఇప్పటికే సముద్రంలో చేపల వేటకు వెళ్లిన వారిని వెనక్కి రప్పించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

55 వేల హెక్టార్లలో వరి కోతలు పూర్తి

సమావేశంలో జాయింట్ కలెక్టర్ నవీన్ మాట్లాడుతూ తుఫాను హెచ్చరికల నేపథ్యంలో క్షేత్రస్థాయి నుంచి డివిజన్ స్థాయి వరకు అధికారులను ఇప్పటికే అప్రమత్తం చేశామన్నారు. జిల్లాలో 1.55 లక్షల హెక్టార్లలో వరి సాగు చేయగా, ఇప్పటి వరకు 55 వేల హెక్టార్లలో వరి కోతలు పూర్తయ్యాయని చెప్పారు. 1.20 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ధాన్యం మిల్లులకు తరలించేందుకు మూడు వేలకుపైగా వాహనాలను అందుబాటులో ఉంచినట్లు వివరించారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, డీఆర్‌వో కె.చంద్రశేఖరరావు, ఏఎస్పీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ ఉచ్చులో ఇద్దరు

- స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడి అంటూ రూ.43.5 లక్షలకు మోసం
- మానవ అక్రమ రవాణా పేరుతో ట్రాన్స్‌కో డీఈకి టోకరా
- రూ.34.65లక్షలు లాగేసిన నేరగాళ్లు

విజయవాడ/పెనమలూరు, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): సైబర్ నేరగాళ్లు విసురుతున్న వలలో తాజాగా ఇద్దరు ఇరుక్కున్నారు. స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడుల పేరుతో ఒకరి వద్ద రూ.43.5 లక్షలు, మరొకరిని మానవ అక్రమ రవాణా కేసులో ఉన్నారంటూ భయపెట్టి రూ.34.65 లక్షలు దోచుకున్నారు. వివరాల్లోకి వెళితే... పోరంకికి చెందిన ఒక ప్రైవేటు ఉద్యోగికి గత సెప్టెంబరులో ఎస్‌బీఐ క్యాప్ మొమెంటం అండ్ వాల్యూ అనే స్టాక్ బ్రోకింగ్ వాట్సాప్ గ్రూప్‌లో జాయిన్ కావాలంటూ సందేశాలు రావడంతో అతడు దాంట్లో చేరి, విడతల వారీగా రూ.43.5 లక్షలను పెట్టుబడి పెట్టాడు. సదరు డబ్బును అతడు ప్రైవేట్ లోన్ యాప్‌ల ద్వారా రుణాన్ని తీసుకొని మరీ పెట్టాడు. తర్వాత పెట్టుబడి పెట్టిన డబ్బును విత్‌డ్రా చేయడానికి ప్రయత్నించగా అదనంగా మరింత పెట్టాలని సందేశాలు రావడంతో మోసాన్ని గ్రహించిన అతడు ఈ నెల 6న సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేసి శుక్రవారం పెనమలూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

బెదిరించి మరీ..

విజయవాడ రూరల్ మండలం ఎనికేపాడుకు చెందిన ఓ వ్యక్తి ట్రాన్స్‌కోలో డీఈగా పనిచేస్తున్నారు. ఈ నెల 20న ఆయనకు గుర్తుతెలియని నంబరు నుంచి వాట్సాప్ కాల్ వచ్చింది. మానవ అక్రమ రవాణాకు సంబంధించి బెంగళూరులోని అశోక్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని బెదిరించారు. ఈ కేసులో అరెస్టు చేస్తామని హెచ్చరించారు. తర్వాత 25వ తేదీన మళ్లీ ఫోన్ చేసి రూ.3 కోట్లు చెల్లించాలని, దాంట్లో పది శాతం మొత్తాన్ని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతో ఆయన రూ.34.65 లక్షలను సైబర్ నేరగాళ్లు చెప్పిన ఐసీఐసీఐ బ్యాంక్ ఖాతాలో జమ చేశాడు.

అనాసాగరం వద్ద రోడ్డు ప్రమాదం

సాఫ్ట్‌వేర్ మేనేజర్ మృతి

- అమెరికాలో నివాసం.. హైదరాబాద్‌లో ఉద్యోగం
- విజయవాడకు వస్తుండగా ప్రమాదం
- ముందు వెళ్తున్న లారీ బ్రేక్ వేయడం వల్లే..
- రూ.3 కోట్ల విలువైన కారు నుజ్జునుజ్జు
- మృతుడి స్వస్థలం పుట్టపర్తి



ప్రమాదంలో నుజ్జయిన టయోటా లక్సస్ కారు

నందిగామ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): నందిగామ సమీపంలోని అనాసాగరం వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో ఒకరు మృతిచెందగా, మరో ఇద్దరికి గాయాలయ్యాయి. సేకరించిన సమాచారం ప్రకారం.. గురువారం అర్ధరాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి విజయవాడ వస్తున్న కారు అనాసాగరం వద్ద బైపాస్‌పై ముందు వెళ్తున్న లారీని ఢీకొంది. సిమెంట్ లోడుతో వెళ్తున్న లారీ.. బైపాస్‌పై ఒక్కసారిగా నిలిపివేయడంతో వెనుకగా వస్తున్న కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు ధ్వంసమైంది. కారులో ప్రయాణిస్తున్న చెరుకూరి చంద్రశేఖర్ (55) అక్కడికక్కడే మృతిచెందగా, జగదీశ్ అనే మరో వ్యక్తికి, డ్రైవర్‌కు గాయాలయ్యాయి. మృతుడు చంద్రశేఖర్‌తో పాటు గాయపడిన జగదీశ్ పుట్టపర్తికి చెందినవారు. అమెరికాలో నివాసం ఉంటున్న వీరిద్దరూ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ కంపెనీతో పాటు పలు వ్యాపారాలు చేస్తున్నారు. ఈపీ సాఫ్ట్‌వేర్ టీమ్ సొల్యూషన్స్ సంస్థ ఏర్పాటు చేశారు. ఈ సంస్థకు జగదీశ్ ఎండీగా, చంద్రశేఖర్ మేనేజర్‌గా ఉన్నారు. శుక్రవారం విజయవాడలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు గురువారం సాయంత్రం కారులో బయల్దేరారు. రాత్రి 12 గంటల సమయంలో ఈ ప్రమాదం జరిగింది. కారు నుజ్జునుజ్జయింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనాస్థలానికి చేరుకున్నారు. గాయపడిన వారిని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చంద్రశేఖర్ భౌతికకాయానికి పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడి భార్య అమెరికా నుంచి బయల్దేరారని సీఐ వైవీవీఎల్ నాయుడు తెలిపారు.

ఖరీదైన కారైనా..

ప్రమాదానికి గురైన టయోటా లక్సస్ కారు సుమారు రూ.3 కోట్లు ఉంటుంది. ప్రమాద సమయంలో బెలూన్లు ఓపెన్ అయినా చంద్రశేఖర్‌ను కాపాడలేకపోయింది. లారీని వేగంగా ఢీకొనడం వల్ల కారు టాప్ లేచిపోయింది. ఎంత ప్రీమియం కారైనా మితిమీరిన వేగం ప్రమాదమేనని ఈ ఘటన స్పష్టం చేసింది.



ఆర్థిక నగరానికి.. అంకురార్పణ

- ఇక ఆర్థిక కేంద్రంగా అమరావతి
- ఒకేచోట 13 బ్యాంకులు కొలువుదీరేలా ప్రణాళిక
- రాజధానిలో బ్యాంక్ కార్యాలయాలకు భూమి పూజ చేసిన నిర్మలాసీతారామన్, చంద్రబాబు
- ప్రజాప్రతినిధులు, రైతుల సమక్షంలో అట్టహాసంగా కార్యక్రమాలు



శిలాఫలకాల ఆవిష్కరణలో కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, నారాయణ, కేశవ్ తదితరులు

ప్రజా రాజధానిగా పరుగులు పెడుతున్న అమరావతి.. ఇక ఆర్థిక కేంద్రంగా మారనున్నది. ప్రధాన బ్యాంకులు అమరావతి కేంద్రంగా కార్యకలాపాలకు అంకురార్పణ జరిగింది. రాజధానిలో ఆయా బ్యాంకులకు కేటాయించిన స్థలాల్లో శుక్రవారం భూమిపూజ జరిగింది. ముంబై నుంచి వచ్చిన ఆర్థిక దిగ్గజ సంస్థల ప్రతినిధులు, బ్యాంకుల ప్రధాన అధికారులు, రాజధాని రైతులు, ఉపముఖ్యమంత్రి, మంత్రుల సమక్షంలో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలాసీతారామన్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బ్యాంకుల ప్రధాన కార్యాలయాలకు అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. ఈ వేడుక కోసం ఆర్థికశాఖకు సంబంధించిన ప్రముఖులు అమరావతిలో కొలువుదీరారు. రాజధానిలో బ్యాంకింగ్ రంగం బలోపేతం కావడంతో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం చేరువ కానుందని వారు ప్రకటించారు.

గుంటూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): నవ్యాంధ్ర కలల రాజధాని అమరావతిలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. రాజధాని నగరం అమరావతిలో ఒకే చోట 13 బ్యాంకులు కొలువుదీరేలా ఆర్థిక నగరానికి శుక్రవారం అంకురార్పణ జరిగింది. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, రాష్ట్ర మంత్రుల సమక్షంలో అట్టహాసంగా బ్యాంకు కార్యాలయాలకు శంకుస్థాపన జరిగింది. రాయపూడిలోని సీఆర్డీఏ కార్యాలయంలోని బ్లాక్ 1 వద్ద ఏర్పాటు చేసిన 13 జాతీయ, ప్రాంతీయ బ్యాంకు కార్యాలయాల శిలాఫలకాలు, 2 ఇన్సూరెన్స్ సంస్థల శిలాఫలకాలను ఆమె శుక్రవారం ఆవిష్కరించారు. తొలుత రాయపూడిలో ఇటీవల ప్రారంభించిన ఏపీసీఆర్డీఏ కార్యాలయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి పరిశీలించారు. అనంతరం ముఖ్యమంత్రి, మంత్రులు, ప్రజాప్రతినిధులు, బ్యాంకు ఉన్నతాధికారులతో కలిసి ఆమె సీఆర్డీఏ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన తొలి పైలాన్‌ను ఆమె ఆవిష్కరించారు. సీఎం చంద్రబాబు మరో పైలాన్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయా బ్యాంకు అధికారులు అక్కడ నిర్మించబోయే భవనాల నమూనాలను వారికి వివరించారు. అనంతరం ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, పొంగూరి నారాయణ, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, మంత్రి పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, శాసన సభ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజులు వరుసగా మిగిలిన మిగతా 6లో..

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : లెవెల్ - 3, ఓక్ హార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బాంద్రా ఈస్ట్), ముంబాయి-400051: ఫోన్ : 022 4241 0400, 022 4060 3100, వెబ్ సైట్ : http://www.shriramfinance.in./auction
రిజిష్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండి, చెన్నై-600032
రీజనల్ ఆఫీస్ : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం.29బి-13-8, 2వ అంతస్థు, వెంకట రామ పవర్ ప్రెస్ రోడ్డు, పవర్ పేట, ఏలూరు, ఏలూరు జిల్లా-534002. బ్రాంచి ఆఫీస్ : నరసాపురం

జల్లూరి పూర్ణచంద్రరావు గారికి చెందిన స్థిరాస్తి అమ్మకం కొరకు ఈ - వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) & 9(1)నందలి నిబంధనలతో చదువుకోవల్సిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద, స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజలకు, ముఖ్యంగా తనఖాదారునికి, సహా ఋణగ్రహీత మరియు హామీదారులకు నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్ కి తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన క్రింద వివరించిన స్థిరాస్తిని డిమాండ్ నోటీసు తేది నాటికి మొత్తం చెల్లించవలసిన బకాయి మరియు తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలతో సహా రాబట్టుకొనుటకు 31.12.2025న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల మధ్య ఈ క్రింది తెలిపిన ఆస్తిని ఎక్కడ ఎలా ఉన్నదో అలా మరియు ఏది ఉన్నదో అది అను పద్ధతి ప్రకారం విక్రయించబడును కావున తెలియజేయడమైనది.

ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు/ హామీదారులు/తనఖాదారులు పేరు	తేది & మొత్తం 13(2) డిమాండ్ నోటీసు	శ్రీ జల్లూరి పూర్ణ చంద్రరావు గారికి చెందిన ఆస్తి వివరములు	ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ వివరాలు (ఇఎండి) వివరాలు	వేలం తేది & సమయం	సంప్రదించాల్సిన వ్యక్తి మరియు ఆస్తి తనిఖీ తేది
1) నేరెళ్ల వెంకట రామమోహన్ రావు, తండ్రి : రాములు, వృత్తి : బిల్లా పార్క్ సీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, నివాసం : 17-74/3, రామాలయం దగ్గర, చిలుకూరి వారి వీధి, ఆకివీడు, పశ్చిమగోదావరి జిల్లా-534235. 2. నేరెళ్ల వెంకట రుక్మిణి సుజాత, భర్త : వెంకట రామ మోహన రావు, డి.నెం. 17-74/3, చినుకూరి వీధి, ఆకివీడు, పశ్చిమ గోదావరి జిల్లా-534201. 3)లొ వ్మ్మన విశ్వనాథ రావు, తండ్రి : రామలింగేశ్వరరావు, డి.నెం.: 6-147, తోట వారి వీధి, వినాయక గుడి దగ్గర, రాయలం, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. 4) జల్లూరి పూర్ణ చంద్రరావు తండ్రి : వెంకటేశ్వరరావు, డి.నెం.: 20-37, విజయవాడ రోడ్డు, గాంధీ నగర్, పామర్రు, కృష్ణా జిల్లా.	చెల్లించవలసిన బకాయి రూ.3,18,27,246/- (అక్షరాల మూడు కోట్ల పద్దెనిమిది లక్షల ఇరవై ఏడు వేల రెండు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీతో ఖర్చులు, చట్టపరమైన ఛార్జీలు, చట్టపరమైన ఛార్జీలతో పాటు ఋణ ఒప్పందం అకౌంట్ నెం. NRSPRTF1605230001 డిమాండ్ నోటీసు తేది: 22.11.2022	పశ్చిమ గోదావరి జిల్లా, భీమవరం మండలం, భీమవరం జిల్లా రిజిస్ట్రేషన్ - ఏరియా, భీమవరం మున్సిపల్ పరిధి, భీమవరం గ్రామం, జిరాయితీ మెట్ట ఆర్.యస్.నెం.619/2 లోని మొత్తం విస్తీర్ణం ఎ.2.04 సెంట్లులో దక్షిణం వైపు ఎ.1.02 సెంట్లు విస్తీర్ణం అందలి పడమరవైపు ఎ.0.38 1/2 సెంట్లు లేదా 1863.4 చ.గ.లు విస్తీర&ం గల ఖాళీ స్థలము సమీప డి.నెం.19-16-132 ఆస్తినకు హద్దులు : తూర్పు : రోడ్డు మరియు తదుపరి జి.శ్రీ రామమూర్తి గారి భూమి, దక్షిణం : తరిగెళ్ళ సీతారామయ్య గారి భూమి, పడమర : ఇరిగేషన్ కెనాల్, ఉత్తరం : తరిగెళ్ళ సీతారామయ్య గారి భూమి ఎన్‌కంబరెన్స్‌లు : ఏమి లేవు	క్రింద ఇవ్వబడ వివరించిన ఖాతా వివరాలకు RTGS / NEFT ద్వారా జమ చేయాల్సిన ఇఎండి శ్రీ రామ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరిట బ్యాంకు పేరు : యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచి : బాంద్రా కుర్లా కాంప్లెక్స్, ముంబాయి అకౌంట్ నెం. 23001020005265, IFSC Code : UTIB0000230	31-12-2025 సమయం : ఉ.11.00 గం.ల నుండి మ.1.00 గం.ల రకు	అధీకృత అధికారి శ్రీ కె.సత్యనారాయణ రెడ్డి కాంటాక్ట్ నెం.: 91777 22514 శ్రీ కె.వై.విఘ్నేశ్వర రావు కాంటాక్ట్ నెం. : 80472 44674 కస్టమర్ కేర్ 022-40081572 ఆస్తి తనిఖీ చేయు తేది : 27-12-2025 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుంచి సా॥ 05-00 గం॥ల వరకు

రిజర్వు ధర : రూ.3,27,25,000 /- ధరావత్తు మొత్తం : రూ.32,72,500/-
బిడ్ పెంపుదల : రూ.50,000/- మరియు అలాంటి గుణిజాలలో ధరావత్తు సమర్పించుటకు చివరి తేది : 29-12-2025, సమయం : ఉ.10.00 నుండి. సా. 05.00 వరకు

ఇ-వేలం తేది అనగా ఇ-వేలం ప్రక్రియ ప్రారంభమైనపుడు లేదా ముందు 31-12-2025 లోగా పైన తెలిపిన మొత్తముతో పాటు చెల్లింపు తేదీనాటికి అగు వడ్డీ మరియు అనుబంధ ఖర్చులను చెల్లించవల్సిందిగా లేనియెడల సదరు ఆస్తి వేలం వేయబడునని / విక్రయించబడునని తెలియజేస్తున్నాము.

ఆసక్తి గల బిడ్డర్లు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ, మొదలైనవాటి సహాయం కొరకు మెస్సర్స్ శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ వారిని సంప్రదించవచ్చును. సంప్రదించు వ్యక్తి : అసద్ ఖాన్, ఫోన్ నెం.71286 95102 & శ్రీ గౌరవ్ సంబ్రాద్రి, ఫోన్ నెం.98339 22941, శ్రీ గౌరవ్ సంబ్రాద్రి <gaurav.n@samil.in> మరియు ఆస్తికి సంబంధించిన వివరాల కోసం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి: శ్రీ కె.సత్యనారాయణ రెడ్డి, కాంటాక్ట్ నెం.91777 22514, ఆఫీసు పనిదినములలో పనివేళల సందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజన్సీ "శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (https://eauctions.Samil.in/home) పై నిర్వహించబడును. టెండరు దాఖలు/ బిడ్ ఫారం పొందుటకు/ టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ https://eauctions.Samil.in/home ను చూడండి. మరియు అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల వివరాలకై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింకు https://www.shriramfinance.in/auction ను చూడండి.

ప్రదేశం: ఏలూరు, తేది: 28.11.2025 సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

న్యూ ఇయర్ జోష్

2026 జనవరి 1 విడుదల



విజయవాడలో క్యాలెండర్ల తయారీలో నిమగ్నమైన సిబ్బంది





- విజయవాడ కేంద్రంగా సిద్ధమవుతున్న క్యాలెండర్లు
- పంచాంగం, రాశిఫలాల క్యాలెండర్‌లకు ప్రత్యేకత
- సరికొత్త డిజైన్లతో నూతన సంవత్సరానికి ఆహ్వానం
- తెలుగు రాష్ట్రాలకు ఇక్కడి నుంచే సరఫరా
- రాష్ట్రంలో ఐదువేల కుటుంబాలకు జీవనోపాధి

పండుగలు, తిథులు, ముహూర్తాలు, అమావాస్య, పౌర్ణమి, కృష్ణపక్షం, శుక్లపక్షం.. ఇలా అన్నింటి జ్ఞానాన్ని వడబోసుకుని భూ భ్రమణం, అంతరిక్ష విశేషాలను సైతం మన ముందుకు తీసుకొచ్చే భూత, భవిష్యత్తు, వర్తమాన కాలజ్ఞానమే క్యాలెండర్. మనిషి జీవితంలో విడదీయని బంధాన్ని ఏర్పాటు చేసుకున్న క్యాలెండర్ కొత్త ఏడాదికి సరికొత్త హంగులను సంతరించుకుని ప్రతి ఇంటా పాగా వేసేందుకు విజయవాడ కేంద్రంగా చకాచకా సిద్ధమవుతోంది.

(ఆంధ్రజ్యోతి, విజయవాడ సిటీ)

నూతన సంవత్సరానికి నగరం సంసిద్ధమవుతోంది. కొత్త వత్సరానికి ఇప్పటి నుంచే క్యాలెండర్ల తయారీ ఊపందుకుంది. మనిషి దైనందిన జీవితంలో క్యాలెండర్‌కు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ప్రతి ఒక్కరి ఇంటిలో, వ్యాపార సముదాయాల్లో, ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాల్లో సైతం తప్పనిసరిగా కనిపించేది ఇయర్ క్యాలెండర్. గోడకు వేలాడుతూ.. ప్రతిరోజూ దినచర్యను గుర్తు చేసే ఆప్యాయమైన స్నేహితుడి స్థానాన్ని క్యాలెండర్ సొంతం చేసుకుందనడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

విజయవాడ కేంద్రంగా..

నగరంలో క్యాలెండర్ తయారీ ప్రస్థానం 1957లో మొదలైంది. అప్పటికి పూర్వం మద్రాస్‌లోని శివకాశిలో తెలుగు క్యాలెండర్‌లు రూపుదిద్దుకునేవి. మద్రాస్ ప్రెసిడెన్సీ నుంచి తెలుగు రాష్ట్రం(ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) విడిపోయిన తరువాత.. అప్పటి వరకు తమిళనాడులో ఉన్న అన్ని రంగాలు క్రమక్రమంగా ఆంధ్రా ప్రాంతానికి రావడం మొదలయ్యాయి. 1957లో విజయవాడలో మొదటిగా సౌత్‌ఇండియా క్యాలెండర్ ఏజెన్సీ యూనిట్‌ను జి.కృష్ణమూర్తి స్థాపించారు. ప్రస్తుతం ఆయన వారసులు ఈ యూనిట్‌ను కొనసాగిస్తున్నారు. దీనితో పాటుగానే గడిచిన పదేళ్ల కాలంలో మరో మూడు యూనిట్‌లు విజయవాడలో కొత్తగా వెలిశాయి. ఒక్కో యూనిట్‌లో 50 నుంచి 60 మంది ఉద్యోగులు ఉంటారు. తెలుగులో అన్నిరకాల క్యాలెండర్‌లు ప్రింట్ చేసే ముద్రణ యంత్రాలు(ఆఫ్‌సెట్ ప్రింటర్లు) వీరి వద్ద ఉన్నాయి. ఎలాంటి క్యాలెండర్ అయినా డిజైన్ చేసి, కావాల్సిన సైజులో ఇవ్వడం వీరి ప్రత్యేకత. ప్రతి ఏటా దసరా నాటి నుంచే ఈ యూనిట్‌ల హడావిడి మొదలవుతుంది. పంచాంగకర్తల నుంచి వివరాలు సేకరించి ముద్రణ ప్రారంభిస్తారు. ర్యాండమ్‌గా కొన్నింటిని ముద్రణ చేసి ఉంచుతారు. ఆంధ్రా, తెలంగాణలోని అన్ని ప్రాంతాలకు విజయవాడలో ఉన్న నాలుగు యూనిట్‌ల నుంచే క్యాలెండర్‌లు సరఫరా అవుతున్నాయి. తద్వారా ఉమ్మడి ఆంధ్రాలోని సుమారు ఐదు వేల మంది ప్రింటింగ్ ప్రెస్‌ల యజమానులకు జీవనోపాధి అందుతుంది. పాకెట్ క్యాలెండర్ నుంచి 56 అంగుళాల ఎత్తైన జంబో క్యాలెండర్‌లను సైతం వీరు తయారు చేస్తారు.

నచ్చిన రీతిలో క్యాలెండర్ సిద్ధం

నచ్చిన రీతిలో క్యాలెండర్‌ను తయారు చేయించుకునే వెలుసుబాటు ఈ యూనిట్‌ల వద్ద ఉంది. దేవుడి బొమ్మలు, ప్రకృతి చిత్రాలు, సొంత చిత్రాలు.. ఇలా అన్ని విధాలుగా క్యాలెండర్‌ను కావాల్సిన సైజులో తయారు చేయించుకోవచ్చు. ఇంటికి శోభను తీసుకొచ్చేలా రంగురంగుల క్యాలెండర్‌ల తయారీకి విజయవాడ నేడు కేంద్రంగా మారింది. కొత్త సంవత్సరం దగ్గర పడుతున్న తరుణంలో ఈ యూనిట్‌లలో ప్రస్తుతం హడివిడి మొదలైంది. సంక్రాంతి పండుగ వరకు సీజన్ కొనసాగుతుందని యూనిట్ యజమానులు చెబుతున్నారు. ప్రతిఏటా సగటున విజయవాడ నుంచి రెండు తెలుగు రాష్ట్రాలకు రెండు కోట్లకు పైగా క్యాలెండర్‌లను సరఫరా చేస్తామని తెలిపారు.

పంచాంగం క్యాలెండర్‌కు ప్రత్యేక స్థానం



ఇంట్లో ఉండే పంచాంగం క్యాలెండర్‌కు ప్రత్యేకస్థానం ఉంటుంది. సాధారణ రోజుల్లో కేవలం తేదీని మాత్రమే చూపించే ఈ క్యాలెండర్, పండుగలు, ముహూర్తాల సమయంలో అమావాస్య, పౌర్ణమి ఘడియల కోసం దీనిని చూడాల్సిందే. రాశి ఫలాలను నెలకోసారైనా నెమరువేసుకునే వారి సంఖ్య అధికంగానే ఉంటుంది. పంచాంగం క్యాలెండర్‌లకు విజయవాడ ప్రముఖ స్థానంగా ఉంది. ప్రతిఒక్కరికీ పరిచయం అయిన శ్రీనివాస అండ్ కో, శ్రీలక్ష్మీ శ్రీనివాస అండ్ కో, తిరుమల సాయి, సాయి శ్రీనివాస ప్రముఖ క్యాలెండర్‌లు వన్‌టౌన్ కేంద్రంగా రాష్ట్రం నలుమూలలకు చేరుతున్నాయి. అయితే మరో ప్రముఖ క్యాలెండర్ వెంకటరమణ అండ్ కో మాత్రం ఏలూరు కేంద్రంగా సరఫరా జరుతుంది. వచ్చే ఏడాదికి సంబంధించి పూర్తి పంచాంగం, రాశిఫలాలు, తిధులు, పండుగలు, అమావాస్య, పౌర్ణమి, రాహుకాలం, యమగడియలు, తెలుగు రోజులు.. ఇలా అన్ని వివరాలను ఈ ఏడాది దసరా నాటికే తిరుమల తిరుపతి దేవస్థానం పండితులు, విజయవాడలోని పలువురు ప్రముఖ పండితుల నుంచి నిర్వాహకులు సేకరిస్తారు. ఈ వివరాలనే 8 అంగుళాల వెడల్పు, 11 అంగుళాల పొడవుతో క్యాలెండర్‌ను తయారు చేసి విక్రయిస్తారు. ఇంట్లో రంగురంగుల క్యాలెండర్‌లు ఎన్ని ఉన్నా పంచాంగం క్యాలెండర్ మాత్రం ఖచ్చితంగా ఉండాల్సిందే.

పోరంకిలో గోశాల నిర్మాణానికి శంకుస్థాపన



వేదపాఠశాలలో గోశాల శంకుస్థాపన కార్యక్రమంలో ఆలయ అధికారులు

ఇంద్రకీలాద్రి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానానికి చెందిన పోరంకిలోని వేదపాఠశాల ప్రాంగణంలో గోశాల నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం స్థానాచార్యుడు వి.శివప్రసాద్ శర్మ, ఆలయ వైదిక కమిటీ, అర్చక స్వాములు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఛైర్మన్ బి.రాధాకృష్ణ, ఈవో వీకే శీనానాయక్‌లు పాల్గొని భూమి పూజ చేశారు. అనంతరం ఛైర్మన్, ఈవోలు మాట్లాడుతూ, దేవస్థానం ఆధ్వర్యంలో గోవుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. గోశాల నిర్మాణం ద్వారా 40 నుంచి 50 గోవులకు ఆశ్రయం కల్పించేందుకు ఏర్పాట్లు చేయనున్నట్టు తెలిపారు. వేదపాఠశాల ఆవరణను భవానీ దీక్షల విరమణ అనంతరం గ్రీన్ బెల్ట్ బ్యూటీ ప్రాజెక్టుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో దుర్గగుడి ఈఈ రాంబాబు, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది, పలువురు భక్తులు పాల్గొన్నారు.



దేవస్థానంలో అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న ఎంపీ శివనాథ్

కృష్ణాపుష్కరాల నాటికి దుర్గగుడి అభివృద్ధి

- ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి

ఇంద్రకీలాద్రి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రానున్న కృష్ణా పుష్కరాలకు దుర్గామల్లేశ్వర దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేయనున్నట్టు, భక్తులకు సౌకర్యంగా ఉండేందుకు వెయిటింగ్ హాల్స్ నిర్మాణం చేపట్టనున్నట్టు విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. శుక్రవారం ఆలయ ఈవో శీనానాయక్, ఛైర్మన్ బొర్రా రాధకృష్ణ (గాంధీ), పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్సీ టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న, ఇంజనీరింగ్ అధికారులతో కలసి దుర్గగుడిలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎంపీ పరిశీలించారు. ఈ సందర్భంగా డిసెంబరు 11 నుంచి 15 వరకు జరగనున్న భవానీ దీక్ష విరమణల ఏర్పాట్లు, రాబోయే పుష్కరాల నిర్వహణ, ఆలయ అభివృద్ధిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్తులకు నిర్మించనున్న వెయిటింగ్ హాల్స్, వాహనాల పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ, దుర్గగుడిలో దసరా ఉత్సవాల తరహాలోనే భవానీ దీక్ష విరమణలు విజయవంతం చేయాలన్నారు. కృష్ణా పుష్కరాలకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాలన్నారు. దీనిలో భాగంగా ఇప్పటికే పలు దఫాలు దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, పశ్చిమ ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి సమావేశం నిర్వహించామని, ఆ వివరాలు, ప్రణాళికలు ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు బడేటి ధర్మారావు, ప్రత్యేక ఆహ్వానితుడు వెలగపూడి శంకర్‌బాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

1 నుంచి ఇగ్నో పరీక్షలు ప్రారంభం

వన్‌టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం (ఇగ్నో) టర్మ్ ఎండ్ పరీక్షలు డిసెంబరు 1 నుంచి జనవరి 14 వరకు జరుగుతాయని ఇగ్నో ప్రాంతీయకేంద్రం రీజనల్ డైరెక్టర్ డాక్టర్ కె.సుమలత శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడ ప్రాంతీయకేంద్రం పరిధిలో ఆరు పరీక్షా కేంద్రాలను విజయవాడ, గుంటూరు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురంలలో ఏర్పాటు చేశామన్నారు. అర్హులైన అభ్యర్థులందరికీ హాల్ టికెట్లు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించి అభ్యర్థులు తమ అధ్యయన కేంద్రాలను థియరీ పరీక్షల అనంతరం సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు. వివరాలకు కొత్తపేటలోని హిందూ హైస్కూల్ ప్రాంగణంలోని ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని స్వయంగా/ఈ మెయిల్‌ద్వారా గాని 0866-2565253 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చని తెలియజేశారు.

అధికారులు స్పందించారు..



భవనంపై తొలగించిన పేర్లు, ఫొటోలు

జగ్గయ్యపేట రూరల్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని బూదవాడ గ్రామంలో ప్రభుత్వం మారినా మారని సేవా కేంద్రాలు ఆంధ్రజ్యోతి కదనానికి అధికారులు స్పందించి శుక్రవారం భవనంపై ఉన్న నవరత్నాలు, మాజీ సీఎం ఫోటోలతో పాటు భరోసా పదాలను తొలగించారు. పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆర్బీకేను నవంబరు 2023లోనే వ్యవసాయాధికారికి అప్పగించామని చెప్పారు.

ప్రజలకు జవాబుదారీగా ఉంటాం

- ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు
- ప్రతి సమస్యను పరిష్కరిస్తాం : కలెక్టర్ లక్ష్మీశ
- నున్న ప్రజాదర్బార్‌లో 414 అర్జీలు



ప్రజాదర్బార్‌లో సమస్యలు వింటున్న కలెక్టర్ లక్ష్మీశ, అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ

విజయవాడ రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ జవాబుదారీగా ఉంటామని గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు, కలెక్టర్ లక్ష్మీశ హాజరై ప్రజలతో సమస్యలు తెలుసుకుని అర్జీలు స్వీకరించారు. మండల పరిధిలోని తొమ్మిది గ్రామాల ప్రజలు హాజరై 414 అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రజాదర్బార్ అత్యంత పారదర్శకంగా జవాబుదారీ తనంతో నిర్వహిస్తున్నామని తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ, ప్రజాదర్బార్‌లో వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. గతేడాది బుడమేరు వరదలో మృతిచెందిన బాలిక లింగం లోహిత కుటుంబానికి రూ. 5 లక్షల చెక్కును ప్రమాద బీమా కింద బాలిక కుటుంబసభ్యులకు అందజేశారు. నున్న పరిధిలో పశ్చిమ బైపాస్ నిర్మాణ పనుల్లో భాగంగా హైటెన్షన్ విద్యుత్ లైన్లు ఎలైన్‌మెంట్ మార్పులో అవకతవకలు జరిగాయని ఎమ్మెల్యేకు ప్లాట్ల యజమానులు, రైతులు ఫిర్యాదు చేశారు. ల్యాంకో సంస్థకు చెందిన విద్యుత్ స్తంభాలు 20 ప్లాట్లలో ఉన్నాయని, ఎన్‌హెచ్ అధికారులతో కుమ్మక్కై అలైన్‌మెంట్‌లు మార్చివేసి తమ ప్లాట్లు, పొలాల మీదుగా విద్యుత్ లైన్లు తీసుకువెళ్తున్నారని, దీనికారణంగా భారీగా నష్టపోతున్నామని బాధితులు వాపోయారు. విచారించి తమకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, ఆర్డీవో కావూరి చైతన్య, జడ్పీటీసీ ఈవో కె.కన్నమనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రహదారి ప్రమాదాల

నివారణ చర్యలు చేపట్టండి



రహదారి సంస్థ అధికారికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

భారతీ నగర్ : చెన్నై కోల్‌కతా జాతీయరహదారిపై గన్నవరం నియోజకవర్గ పరిధిలో రోజురోజుకూ పెరుగుతోన్న రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు జాతీయ రహదారుల సంస్థ అధికారులను కోరారు. సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాసాగర్‌కు శుక్రవారం ఆయన వినతిపత్రాన్ని అందజేశారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రమాదాల నివారణకు తక్షణమే చర్యలు చేపట్టాలని జాతీయ సంస్థ అధికారులను కోరారు. 65 నెంబర్ జాతీయ రహదారి బొమ్మలూరు టోల్‌గేట్ నుంచి గన్నవరం ఆర్టీవో చెక్‌పోస్టు వరకు ఉన్న 33కిలోమీటర్ల పొడవున 2024వ సంవత్సరంలో 102 ప్రమాదాలు, ఈ ఏడాది ఇప్పటివరకు 84ప్రమాదాలు జరిగాయని తెలిపారు. 33కిలోమీటర్ల పరిధిలోనే ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకున్నాయన్నారు.



ప్రభుత్వ వైద్యశాల నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య

పేదలకు సకల సౌకర్యాలతో

వైద్యశాల నిర్మాణం : తంగిరాల

నందిగామ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): నందిగామ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణకు సకల సదుపాయాలతో వైద్యశాల నిర్మాణం చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం పట్టణంలో నిర్మాణంలో ఉన్న వంద పడకల వైద్యశాల నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ పలు విభాగాలతో వైద్యశాల నిర్మిస్తున్నట్లు చెప్పారు. రోగులకు సకల సౌకర్యాలు కల్పిస్తూ ఈ వైద్యశాల నిర్మాణం జరుగుతున్నట్లు చెప్పారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. సాధ్యమైనంత త్వరలో ఈ వైద్యశాల ద్వారా రోగులకు సేవలందిస్తామన్నారు. ఈకార్యక్రమంలో వైద్యశాల ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

అలసత్వం

(5వ పేజీ తరువాయి)

సముద్రపు ఆటు, పోట్లతో నిమిత్తం లేకుండా కనీసంగా 40 ఏళ్ల పాటు ఏ సమయంలోనైనా బోట్ల రాకపోకలకు ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేలా పనులకు రూపకల్పన చేశారు. గిలకలదిండి హార్బర్ పూడికతీత పనుల్లో భాగంగా 14.50 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తవ్వి తీయాలి. గతంలో ఐదు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని డ్రెడ్జింగ్ చేశామని అధికారులు లెక్కలు చూపుతున్నారు. పదినెలల క్రితమే హార్బర్‌లో పూడికతీతపనులు చేసేందుకు తెచ్చిన డ్రెడ్జర్లను బందరు పోర్టు పనులు చేసే ప్రాంతానికి తరలించేశారు. సముద్రంలో ఇరువైపులా నిర్మాణం చేసే బ్రేక్ వాటర్‌ల కోసం 4.50 లక్షల టన్నుల పెద్ద, పెద్ద కొండరాళ్లను వాడాల్సి ఉంది. ఈ కొండరాళ్లతో పాటు నీటి ఒరవడిని అదుపు చేసేందుకు, సముద్రపు ఇసుక కాల్వలోకి చొచ్చుకురాకుండా ఉండేందుకు ప్రత్యేకంగా సిమెంటుతో తయారుచేసిన టెట్రాప్యాడ్లను వేయాల్సి ఉంది.

నిలిచిన భవనాల నిర్మాణం

హార్బర్ వద్ద చేపల ఆక్షన్ హాలు 750 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, ట్యూనాఫిష్ ప్యాకింగ్ భవనం 1,120 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించాల్సి ఉంది. వలలు మరమ్మతు చేసుకునేందుకు, వలలు, ఇతరత్రా సామగ్రి భద్ర పరచుకునేందుకు 425 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఒక భవనం, బోట్‌ల మరమ్మతుల కోసం గ్యారేజీ 100 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, కోల్డ్ స్టోరేజీ 145 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, ఐస్ ప్లాంట్‌లను 380 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించాలి. వ్యర్థాలను శుభ్రం చేసేందుకు, తాగునీటి అవసరాలకోసం ఓవర్‌హెడ్ ట్యాంకును ఏర్పాటు చేయాలి. ఈ భవనాల నిర్మాణం మధ్యలోనే నిలిచిపోయింది. కొన్ని భవనాలు పునాదుల దశను కూడా దాటలేదు. ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణపనుల ఊసే లేదు. మిగిలిన భవనాల పనులు అరకొరగా జరుగుతున్నాయి. సముద్ర ముఖ ద్వారం వద్ద పూర్తిస్థాయిలో పూడికతీత, బ్రేక్ వాటర్‌లను పటిష్ఠంగా నిర్మించడంతో పాటు భవనాల నిర్మాణ పనులపై ప్రభుత్వం దృష్టి సారించాలని బోటు యజమానులు, మత్స్యకారులు కోరుతున్నారు.

ఎన్జీవో అసోసియేషన్ ఎన్నిక నేడు

జగ్గయ్యపేట : జగ్గయ్యపేట తాలుకా ఎన్జీవో అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం పోస్టాఫీసు వద్ద ఉన్న ఎన్జీవో అసోసియేషన్ భవనంలో జరుగనుంది. ఉదయం 10 గంటల నుంచి నామినేషన్లస్వీకరణ, మధ్యాహ్నం 1 నుంచి పరిశీలన, 3గంటలలోపు ఉపసంహరణ అనంతరం తుది జాబితా విడుదల చేస్తామని ఎన్నికల అధికారి జి.రామకృష్ణ తెలిపారు. ఒక్కొక్క పోస్టుకు ఒక్కటికి మించి నామినేషన్‌లు వస్తే డిసెంబరు 6న ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

ఇంద్రకీలాద్రి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : దుర్గామల్లేశ్వర దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి పలువురు దాతలు శుక్రవారం ఆలయ అధికారులకు విరాళాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది దాతలకు అమ్మవారి దర్శనం కల్పించారు. వేద పండితులు వేద ఆశీర్వచనం అందచేశారు. అనంతరం అధికారులు దాతలకు అమ్మవారి చిత్రపటంతో పాటు విరాళం రశీదు, లడ్డూ ప్రసాదం, శేష వస్త్రం, అందచేశారు. కాగా, హైదరాబాద్ అమీర్‌పేట ఎస్ఆర్‌నగర్‌కు చెందిన సారంపాటి మణిరాజేశ్వరి కుటుంబ సభ్యులు అన్నదాన పథకానికి రూ.1,01,116లు విరాళంగా అధికారులకు అందజేశారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకుకు చెందిన శీతల రవి కుటుంబ సభ్యులు అన్నదాన పథకానికి రూ.1,00,000లు విరాళంగా అందజేశారు.

ఆర్థిక నగరానికి..

అంకురార్పణ

(5వ పేజీ తరువాయి)

పైలాన్లను ఆవిష్కరించారు. అనంతరం సభలో కేంద్ర ఆర్థికమంత్రి, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు ప్రసంగించారు.

రైతులకు అండగా నిలవాలి : చంద్రబాబు

బ్యాంకులు కిసాన్ క్రెడిట్ రుణాలు ఇస్తే చాలదని, భూములిచ్చిన రైతుల త్యాగాలను గుర్తించి తగు రీతిలో వారికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి కోరారు. ఐదేళ్లు తమకు అన్ని విధాలా తోడ్పాటు ఇవ్వాలని, ఆ తర్వాత దేశ ఆర్థిక ప్రగతిలో ప్రధాన భూమిక పోషిస్తామని నిర్మలా సీతారామన్‌ను కోరారు. పవన్ కల్యాణ్ మాట్లాడుతూ రాష్ట్ర పునర్నిర్మాణానికి, అమరావతి అభివృద్ధికి అన్నివిధాలుగా తోడ్పాటు అందిస్తున్న కేంద్రం బ్యాంకు స్ట్రీట్ నిర్మాణంతో ఆర్థిక ప్రగతికి పునాదులు పడ్డాయన్నారు. కేంద్ర ఆర్థిక శాఖ కార్యదర్శి నాగరాజు, కలెక్టర్ తమీమ్‌అన్సారియా, సీఆర్డీఏ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకే సాధ్యం

- నిర్మలాసీతారామన్

దేశంలో తొలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌ను సైబరాబాద్‌లో చంద్రబాబు నిర్మించారు. అమరావతిలో ఆర్థిక రాజధానిగా ఫైనాన్షియల్ స్ట్రీట్‌ను నిర్మించే అవకాశం ఆయనకే రావడం అసాధారణం. నాడు హైదరాబాద్‌లో చంద్రబాబు ముఖ్యమంత్రిగా అమలు చేసిన కార్యక్రమాలు నేడు పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చి ఆర్థిక ఫలాలు అందిస్తున్నాయి. ఎంతో క్లిష్టమైన ఈ బాధ్యతని ఆయన తన భుజాలపై మోసి విజయం సాధిస్తారు.



తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి సవిత

అణగారిన వర్గాల అభ్యున్నతికి జ్యోతిరావు పూలే కృషి

- బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

వన్‌టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషిచేసిన మహానుభావుడు జ్యోతిరావు పూలే అని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళిశాఖ మంత్రి ఎస్.సవిత కొనియాడారు. మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి మంత్రి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దేశం గర్వించదగ్గ సంఘ సంస్కర్తల్లో మహాత్మా జ్యోతిరావు పూలే ముందువరుసలో ఉంటారన్నారు. ఆయన అణగారిన వర్గాలు, స్త్రీల అభ్యున్నతి కోసం కృషి చేశారన్నారు. మహారాష్ట్రలోని పూణేలో జన్మించిన పూలే అంటరానితనం, కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు చివరి వరకూ రాజీలేని పోరాటం చేశారన్నారు. బాలికలకు తొలి పాఠశాల స్థాపించడమే కాకుండా, పాఠశాలలో అన్ని కులాలకూ ప్రవేశం కల్పించారన్నారు. వితంతు పునర్వివాహాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే కాకుండా స్వయంగా వితంతువులకు వివాహాలు కూడా జరిపించారని తెలిపారు. పూలే స్ఫూర్తితో సీఎం చంద్రబాబు పాలన సాగిస్తున్నారన్నారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే పేరుతో బీసీ గురుకుల పాఠశాలలను స్థాపించిన ఘనత కూడా టీడీపీదేనన్నారు. కార్యక్రమంలో పలువురు బీసీ కార్పొరేషన్ ఛైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, డూండీ రాకేష్, పేరేపి ఈశ్వర్, బ్రహ్మం చౌదరి, యాటగిరి రాంప్రసాద్, ఎర్రబోతు రమణారావు, పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చర్లపల్లి-షాలిమార్ మధ్య

ప్రత్యేక రైళ్ల పొడిగింపు

రైల్వేస్టేషన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : చర్లపల్లి-షాలిమార్‌ల మధ్య 07225, 07226 రైలు సర్వీసులు 18 ట్రిప్పులు చొప్పున తిరగనున్నాయి. 07225 డిసెంబరు 1 నుంచి మార్చి 30 వరకు సోమవారాల్లో బయలుదేరుతుంది. 07226 డిసెంబరు 2 నుంచి మార్చి 31 వరకు మంగళవారాల్లో బయలుదేరుతుంది. కాగా, వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లను 72 ట్రిప్పులు తిప్పేందుకు షెడ్యూల్ ప్రకటించారు. దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్‌ఓ ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 08311 శంబల్‌పూర్-ఈరోడ్డు బుధవారం బయలుదేరుతుంది. డిసెంబరు 3 నుంచి 31 వరకు నడుస్తుంది. 08312 ఈరోడ్డు - శంబల్‌పూర్ (శుక్ర) డిసెంబరు 5 నుంచి జనవరి 2వరకు నడుస్తుంది. 08583 విశాఖపట్నం-తిరుపతి (సోమ) డిసెంబరు 1 నుంచి 29 వరకు నడుస్తుంది. 08584 తిరుపతి-విశాఖపట్నం (మంగళ) డిసెంబరు 2 నుంచి 30వరకు నడుస్తుంది. 08548 తిరుపతి-విశాఖపట్నం (గురు) డిసెంబరు 4 నుంచి జనవరి 1 వరకు నడుస్తుంది. 08547 విశాఖపట్నం-తిరుపతి (బుధ) డిసెంబరు 3 నుంచి 31వరకు నడుస్తుంది. 02841 షాలిమార్ (కోల్‌కతా)-ఎంజీఆర్ చెన్నై (సోమ) డిసెంబరు 1 నుంచి 29వరకు నడుస్తుంది. 02842 ఎంజీఆర్ చెన్నై-షాలిమార్ (కోల్‌కతా) (బుధ) డిసెంబరు 3నుంచి 31వరకు నడుస్తుంది. ఈ రైళ్లు అయిదేసి ట్రిప్పుల చొప్పున నడుస్తాయి. 08579 విశాఖపట్నం-చర్లపల్లి (శుక్ర) డిసెంబరు 5 నుంచి 26 వరకు, 08580 చర్లపల్లి-విశాఖపట్నం (శని) డిసెంబరు 6 నుంచి 27వరకు, 08581 విశాఖపట్నం-ఎస్ఎంవిటి బెంగళూరు(ఆది) డిసెంబరు 7 నుంచి 28వరకు, 08582 ఎస్ఎంవిటి బెంగళూరు - విశాఖపట్నం(సోమ) డిసెంబరు 8 నుంచి 29వరకు, 02811 భువనేశ్వర్ - యశ్వంత్‌పూర్ (శని) డిసెంబరు 6 నుంచి 27వరకు, 02812 యశ్వంత్‌పూర్ - భువనేశ్వర్ (సోమ) డిసెంబరు 8 నుంచి 29వరకు, 01477 షోలాపూర్ - అనకాపల్లి (శుక్ర) డిసెంబరు 5 నుంచి 26వరకు, 01478 అనకాపల్లి - షోలాపూర్ (శని) డిసెంబరు 6 నుంచి 27వరకు నాలుగు ట్రిప్పుల చొప్పున తిరుగుతాయి. డిసెంబర్2 నుంచి 9వరకు(మంగళ) రామేశ్వరం-తిరుపతి(06080) 2ట్రిప్పులు. డిసెంబర్ 3 నుంచి 10వరకు (బుధ) తిరుపతి-రామేశ్వరం (06079) 2ట్రిప్పులు, నవంబరు 29 (శని) ఛప్రా-ఎంజీఆర్ చెన్నై (05081) మధ్య ప్రత్యేక రైలు నడుస్తుందని అధికారులు తెలిపారు.

ఆటో పల్టీ : ఒకరి మృతి

జగ్గయ్యపేట రూరల్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆటోనగర్ సమీపంలో గురువారం రాత్రి ఆటో అదుపు తప్పి పల్టీ కొట్టిన ఘటనలో సూర్యాపేట జిల్లా కోదాడ మండలం తమ్మర గ్రామానికి చెందిన కంచర్ల శ్రీనివాసాచారి (55) మృతి చెందగా, ఇద్దరికి గాయాలయ్యాయని ఎస్సై తోట సూర్య శ్రీనివాస్ తెలిపారు. గౌరవరంలో బంధువుల ఇంట్లో జరిగే వివాహ వేడుకకు హాజరై తిరిగి వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. శ్రీనివాసాచారి మృతదేహాన్ని ప్రభుత్వాస్పత్రికి తరలించి అనంతరం బంధువులకు అప్పగించి ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు



అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్‌బర్డ్	127, 136, 147
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 640

గ్రామాల అభివృద్ధితోనే రాష్ట్రాభివృద్ధి



కంకిపాడు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గ్రామాలు అభివృద్ధి చెం దితేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని దుర్గామల్లేశ్వర సిద్ధార్థ మహిళా కళాశాల ఎన్.ఎస్.ఎస్ స్టేట్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్ అన్నారు. కంకిపా డులో కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థులు వివిధ కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ, గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలన్నారు. స్థానికంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సరళ, టి. రాగరాణి పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో 48 అర్జీలు

పెనమలూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పోరంకి టీడీపీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన ప్రజాదర్బార్‌లో వివిధ సమస్యలపై ప్రజలు 48 అర్జీలను సమర్పించారు. ప్రధానంగా పింఛన్లు, హౌస్‌సైట్లు, బీఎల్సీ లోన్లు, యుటిలిటీ సర్టిఫికెట్లు, మౌలిక వసతుల సమస్యలు, లోన్ సెటిల్‌మెంట్లు తదితర సమస్యలపై ప్రజలు ఎక్కువగా అర్జీలు అందజేశారు. నాయీబ్రాహ్మణులు తమ సమస్యపై అర్జీ అందజేశారు. తమకు ఇస్తున్న కరెంటు సబ్సిడీకి సంబంధించి అర్బన్ ప్రాంతంలో ఆదాయ ధ్రువీకరణ పత్రానికి రూ.75వేలు, గ్రామీణ ప్రాంతంలో రూ.60వేలకు మంజూరు చేయించాలని కోరారు.



గండిగుంటలో రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ సురేశ్‌కుమార్

తొందరపడి కోతలు కోయొద్దు

వరి రైతులకు తహసీల్దార్ సూచన

ఉయ్యూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): దిత్వా తుపాను ప్రభావం మన ప్రాంతానికి అంతగా ఉండదని వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో తొందరపడి రైతులు వరికోతలు కోయవద్దని తహసీల్దార్ ఎం.సురేశ్ కుమార్ అన్నారు. శుక్రవారం కాటూరు, గండిగుంట గ్రామాల పరిధిలో మండల వ్యవసాయ అధికారి నిస్సీగ్రేస్‌తో కలసి శుక్రవారం పర్యటించి రైతులతో మాట్లాడారు. పొలాల్లో పంట కోతలు కోయిస్తున్న రైతులను కలసి మాట్లాడారు. తుపాను వల్ల మన ప్రాంతంలో పెద్దగా గాలి, వాన ఉండకపోవచ్చని వాతావరణ శాఖ సూచిస్తుందని, ఈ పరిస్థితుల్లో రెండు, మూడు రోజులు పంట కోయించ వద్దని, అదేవిదంగా పూర్తిగా తయారుకాని పంట కోసి ఇబ్బందులు పడవద్దని సూచించారు. ఆర్ఐ యతేంద్రిలు, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నేత్ర వ్యాధులపై నిర్లక్ష్యం వీడాలి

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : నేత్ర సంబంధిత వ్యాధులపై నిర్లక్ష్యంగా ఉండకుండా తక్షణం వైద్య పరీక్షలు చేయించుకోవాలని లయన్స్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ చక్రవర్తి విద్యార్థులకు సూచించారు. వేలేరు హైస్కూల్‌లో హెచ్‌ఎం విజయ్ పర్యవేక్షణలో హనుమాన్‌జంక్షన్ లయన్స్‌క్లబ్ ఆధ్వ ర్యంలో జిల్లా డీసీ ఫర్ ఐకేర్, యర్రంశెట్టి శ్రీనివాసరావు పర్యవేక్షణలో వాసన్ ఐకేర్ హాస్పిటల్ వైద్యులు శుక్రవారం విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో పూర్వ విద్యార్థులు మత్తి రాంబాబు, లయన్స్ సభ్యులు అక్కినేని రాఘ వేంద్రరావు, మాకినేని శ్రీనివాసరావు, నండూరి శర్మ తదితరులు పాల్గొన్నారు. ● మానవునికి నేత్రాలే ప్రధానమని, వాటిని జాగ్రత్తగా కాపాడుకోవలసిన అవసరముందని లయన్స్ జిల్లా కార్యవర్గ సభ్యుడు యర్రంశెట్టి శ్రీనివాసరావు సూచించారు. రేమల్లెలో లయన్స్‌క్లబ్ హనుమాన్ జంక్షన్ ఆధ్వర్యంలో శుక్ర వారం నేత్రవ్యాధులు, చికిత్సలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ చక్రవర్తి, మాకినేని శ్రీనివాసరావు, అక్కినేని రాఘవేంద్రరావు, హెచ్‌ఎం లూథర్‌పాల్, యనమదల సుధాకర్, కలపాల రాధాకృష్ణమూర్తి, కుమార్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ దివాకర్‌బాబు

బాక్సింగ్, స్విమ్మింగ్‌లో న్యాయకళాశాల విద్యార్థుల ప్రతిభ

కానూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): కృష్ణా విశ్వ విద్యాలయం అంతర్ కళాశాలల బాక్సింగ్, స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో కానూరులోని సిద్ధార్థ న్యాయకళాశాల విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. కళాశాలలో చదివే ఎం. అనీల్‌కుమార్‌రెడ్డి గురువారం జరిగిన బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో 67 కేజీల కేటగిరిలో ప్రథమ స్థానాన్ని గెలుచుకున్నారు. అదే విధంగా శుక్రవారం జరిగిన స్విమ్మింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో కె. శ్రీవైందవి మొదటి స్థానాన్ని సాధించారు. ఈ సందర్భంగా శుక్రవారం కానూరులోని సిద్ధార్థ న్యాయకళాశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీహెచ్ దివాకర్‌బాబు, ఫిజికల్ డైరెక్టర్ ఎం. సాంబశివరావుతోపాటు అధ్యాపకులు, అధ్యాపకేతరులు, తోటి విద్యార్థులు ప్రతిభకనపరిచిన విద్యార్థులను అభినందించారు.

మండల సమావేశం రేపు

ఉంగుటూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల 30వ తేదీ ఆదివారం మండల కార్యాలయం మీటింగ్ హాలులో జరుగుతుందని ఎంపీడీవో ఇ.సత్యకుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ వడ్లమూడి సరోజిని అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రత్యేక/శాశ్వత ఆహ్వానితులు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని ఆయన కోరారు.

కళ్లగుంతలు కట్టుకున్నారు!

- బస్టాండ్ వద్ద పూడ్చని గుంత
- పొంచిఉన్న ప్రమాదం
- మునిసిపల్ అధికారుల తీరుపై స్థానికుల మండిపాటు

(ఉయ్యూరు- ఆంధ్రజ్యోతి)

ఉయ్యూరు బస్‌స్టాండ్ సెంటర్‌లో రాజేంద్రనగర్, ఎస్సీకాలనీకి వెళ్లేరోడులో పైపులైన్ మరమ్మతు కోసం తవ్విన గుంతపూర్తిగా పూడ్చక పోవడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందికరంతో పాటు ప్రమాదం పొంచి ఉండటంతో ద్విచక్రవాహనాలపై వెళ్లేవారు భయాందోళన చెందుతున్నారు. గుంత మునిసిపల్ అధికారులకు కనబడటం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఎస్సీ కాలనీ నుంచి బస్‌స్టాండ్ సెంటర్‌కువచ్చే రోడ్డు మలుపులో పైపులైన్ మర మ్మతు కోసం గుంత తవ్వి, మూడు వారాలు కావస్తున్నా పూర్తిగా పూడ్చ కుండా దానిపైన చెట్టు కొమ్మలు అడ్డుగా ఉంచారు. ఎస్సీ కాలనీ, శ్రీలంక కాలనీ, రాజేంద్రనగర్ నుంచి వచ్చి పోయే వాహనాలతో పాటు బస్‌స్టాండ్ అవుట్‌గేట్ నుంచి వచ్చే బస్సులతో రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో రోడ్డు మధ్యలో తవ్విన గుంత పూర్తిగా పూడ్చకుండా వదిలి వేయడం పట్ల స్థాని కులు ఆందోళన చెందుతున్నారు. రాత్రివేళ ద్విచక్రవాహనాలపై వెళ్లేవారితో పాటు వాహనాలు నడిపే వారు గుంతలో ఎక్కడ పడతామో అని భయపడుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించి ప్రమా దకరంగా ఉన్న గుంత పూడ్చించాలని కోరుతున్నారు.



ఉయ్యూరు బస్టాండ్ సమీపాన ఎస్సీకాలనీకి వెళ్లే రోడ్డులో పైపులైన్ కోసం తవ్వి పూడ్చని గుంత

రైతులకు అండగా సహకారరంగం

ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

హనుమాన్‌జంక్షన్‌రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): సహకారంగంలో విప్లవాత్మక మార్పులతో అన్నదాతలకు అండగా నిలబడేలా పీఏసీఎస్‌లను ఆధునిక రించామని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. కాకులపాడు పీఏసీఎస్‌లో రైతులకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. కాకులపాడు పీఏసీఎస్ పరిధిలోని 694 మంది రైతులకు రూ.25,95,249 బోనస్‌లను అందజేశారు. అన్నదాత సుఖీభవ ద్వారా అవసరమైన సమయంలో రైతులకు నగదు అందేలా చర్యలు తీసుకున్నామన్నారు. పీఏసీఎస్‌ల ద్వారా ధాన్యం సేకరణతో రైతులకు మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవడంతో పాటు రోజులోనే రైతు ఖాతాకు నగదు జమచేయడం ఈ ప్రభుత్వం వల్లే సాధ్యమయిందన్నారు. రైతులకు అండగా నిలచేలా బ్యాంకింగ్ సౌకర్యంతో గ్రామీణ ప్రాంతాల్లో లాకర్ సదుపాయం కల్పించడం జరిగిందని తెలిపారు. సకాలంలో రుణాలు చెల్లించడం ద్వారా రైతులు సహకరించి పీఏసీఎస్ అభివృద్ధి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ అవినాష్, చైర్‌పర్సన్ యజ్జవరపు శ్రీనివాసరావు, సీఈఓ వీరపనేని రాజేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, టీడీపీ నాయకులు దయాల రాజేశ్వరరావు, ఆళ్ల గోపాలకృష్ణ, మూల్పూరి సాయికళ్యాణి, తదితరులు పాల్గొన్నారు.



కాకులపాడులో రైతులకు బోనస్ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు

సిటీల అభివృద్ధికి ప్రపంచ సహకారం అవసరం

అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్ వి. మల్లికార్జున్

కానూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్మార్ట్ సస్టైనబుల్ సిటీల అభివృద్ధికి ప్రపంచ వ్యాప్తంగా సహకారం ఎంతో ముఖ్యమని అంతర్జాతీయ సదస్సు కన్వీనర్ డాక్టర్ వి. మల్లికార్జున్ అన్నారు. కానూ రులోని సిద్ధార్థ డీమ్డ్ యూని వర్సిటీలో రెండు రోజులు గా జరుగుతున్న స్మార్ట్ సస్టైన బుల్ సిటీస్ అనే అంశంపై మూడవ అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ వర్సిటీ, విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ మధ్య అవగాహన ఒప్పందం(ఎంవోయూ) కుదిరింది. వర్సిటీ వైస్‌చాన్సలర్ పి. వెంకటేశ్వరరావు, స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ డైరెక్టర్ రమేష్ శ్రీకొండ అవగాహన ఒప్పందం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.



ఒప్పంద పత్రాలను చూపుతున్న వీసీ వెంకటేశ్వరరావు, రమేష్ శ్రీకొండ

ముగిసిన జాతీయ శిక్షణ శిబిరం

సిద్ధార్థ డీమ్డ్ యూనివర్సిటీ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా వర్సిటీలో జరుగుతున్న జాతీయ శిక్షణా శిబిరం శుక్రవారం ముగిసింది. పైథాన్ ప్రోగ్రామింగ్ సహాయంతో గణిత సమస్యలను ఏవిధంగా పరిష్కరించవచ్చు అనే అంశంపై జరిగిన శిబిరం ముగింపు కార్యక్రమంలో ఎంసీఏ విభాగం మాజీ ప్రొఫెసర్ డాక్టర్ బీడీసీఎన్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. డాక్టర్ జె. శివరాంప్రసాద్ మాట్లాడుతూ, పైథాన్ సహాయంతో నిజ జీవితంలో సమస్యలను ఏలా సమీకరించి పరిష్కరించవచ్చునో ప్రాయోగిత ఉదాహరణలతో వివరించారు. కార్యక్రమంలో గణిత శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సీహెచ్ బేబీరాణితోపాటు పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



తేలప్రోలు, బాపులపాడులో ఫైలేరియా సర్వే ప్రక్రియలో భాగంగా స్థానికుల నుంచి బ్లడ్‌శాంపిల్స్ సేకరిస్తున్న ఆరోగ్యవైద్యసిబ్బంది

బోద వ్యాధి నిర్మూలన అందరి బాధ్యత

ఉంగుటూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బోదకాలు(ఫైలేరియా) వ్యాధి నిర్మూలన మనందరి బాధ్యత అని, దీనిని ముందస్తుగా గుర్తించి సరైన వైద్యం పొందినట్లయితే వ్యాధి నయమయ్యే అవకాశాలు వున్నాయని ఉంగుటూరు,పెదఅవుటపల్లి, ఇందుపల్లి పీహెచ్‌సీల వైద్యాధికారులు అన్నారు. బోదకాలు వ్యాధి నిర్మూలనకు చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మూడు పీహెచ్‌సీల పరిధిలో ఎంపికచేసిన తేలప్రోలు, మానికొండ, బుద్ధవరం గ్రామాల్లో గురు,శుక్రవారాల్లో రాత్రిసమయాల్లో సుమారు 10 ఆరోగ్యవైద్యబృందాలు ఇంటింటికీ ఫైలేరియా సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు విజయ్‌ప్రదీప్, తేజసాయికిరణ్, కరీముల్లా మొహినుద్దీన్, సుజిత, బి.శిరీష, కేవీ పద్మావతి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

300 మందికి ఫైలేరియా రక్త పరీక్షలు

హనుమాన్‌జంక్షన్: పరిసరాల పరిశుభ్రతతోనే బోదవ్యాధిని నిర్మూలించవచ్చని బాపులపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి జె.మధు తెలిపారు. ఫైలేరియా వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా పీహెచ్‌సీ వైద్యాధికారి కె.శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాపులపాడులో గురువారం రాత్రి సెంటినల్ సర్వే నిర్వహించి రక్త పరీక్ష నమూనాలను సేకరించారు. 300 మందికి రక్త పరీక్షలు జరిపారు. సీహెచ్‌వో ఫణికుమార్, ఏఎన్‌ఎంలు జమీనా, నాగలక్ష్మిప్రియాంక పాల్గొన్నారు.

నిబంధనల పేరుతో ప్రభుత్వం దగా

కౌలురైతు సంఘం నాయకులు

ఉంగుటూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ధాన్యం సేకరణ ప్రక్రియలో నిబంధనల పేరుతో కూటమి ప్రభు త్వం రైతులను దగా చేస్తుందని కౌలురైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టీవీ లక్ష్మణస్వామి ఆరోపించారు. ధాన్యం అమ్మకాల్లో రైతులు పడుతున్న ఇబ్బందులు, సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు రైతుసంఘం, కౌలురైతుసంఘం, వ్యవసాయకార్మికసంఘాల ఆధ్వర్యంలో నేతలు శుక్రవారం మండలంలోని వెన్నూతల, నాగవరప్పాడు, వెల్దిపాడు, ఎలుకపాడు, ఉంగుటూరు గ్రామాల్లో పర్యటించారు. ఈ కార్యక్రమంలో కౌలురైతు సంఘం నేతలు ఎస్‌కే ఎం.సలీం, అజ్మీర వెంకటేశ్వరరావు, మల్లంపల్లి ఆంజనేయులు, సూరగాని సాంబశివరావు, రైతులు ఆశీర్వాదం, పోలిమెట్ల శ్రీధర్, ఆకుల భాస్కరరావు, షేక్ సుభాని పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు

గన్నవరం, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం యూటీఎఫ్ మండల కౌన్సిల్ సమావేశం జీవీ రవిబాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నాగేశ్వరరావు మాట్లాడుతూ, పీఆర్సీ కమిటీ వేసి ఉపాధ్యాయు, ఉద్యోగులకు ఐఆర్ ప్రకటించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించా లన్నారు. యూటీఎఫ్ జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు బోధనేతర పనులు వలన విద్యార్థులకు విద్య దూరమవుతుందన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కేఏ ఉమా మహేశ్వరరావు, ఎండి షౌకత్ హుస్సేన్, పి. ప్రసాదరావు, సీతారామయ్య, కర్ర వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సమస్యల పరిష్కారానికి అప్సా కృషి

బడ్జెట్ స్కూల్స్ ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి అప్సా ముందుంటుందని రాష్ట్ర అధ్యక్షుడు సుబ్రమణ్యరాజు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'హలో మిత్రమా ఎలా ఉన్నారు' అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర కార్యవర్గం రెండు రోజుల పాటు విజయవాడ పరిసర ప్రాంతాల్లోని పాఠశాలలను సందర్శించారు. శుక్రవారం ముస్తాబాద నవభారత్ హైస్కూల్‌ను సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సం దర్భంగా సుబ్రమణ్యరాజు, స్టేట్ కౌన్సిల్ చైర్ పర్సన్ సుందర్ రామ్‌లు మా ట్లాడుతూ, బడ్జెట్ పాఠశాలలకు వెళ్లి సమస్యలను తెలుసుకుని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతామన్నారు. అప్సా ప్రతినిధులను నవభారత్ హైస్కూల్ కరస్పాండెంట్ షేక్ ఇమాం, జకీరా సుల్తానాలు దుశ్శాలు వాలతో సత్కరించారు.

పూలే జీవితం ఆదర్శనీయం

పెనమలూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బీసీల అభ్యున్నతికి కారకుడు మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని టీడీపీ తాడిగడప మునిసిపాలిటీ అధ్యక్షుడు అనుమోలు ప్రభాకరరావు అన్నారు. శుక్రవారం జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా టీడీపీ కూటమి నేతలు పోరంకి టీడీపీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోయ ఆనంద్‌ప్రసాద్, కొణతం సుబ్రహ్మణ్యం, వణుకూరు విక్రం, చిట్టూరి నాగేశ్వరరావు, బొర్రా వెంకట్, సలీం, కళ్యాణి, ఆకునూరు సుబ్బారావు, ఇంటూరు మురళీకృష్ణ, మధు, అబ్దుల్ సలాం పాల్గొన్నారు.

ఉయ్యూరు : బడుగుల సంక్షేమానికి జ్యోతిరావు పూలే చేసిన సేవలు ఎనలేనివని ఎంపీడీఓ జీఎస్‌వి శేషగిరిరావు అన్నారు. జ్యోతిరావు పూలే వర్ధంతి పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఆయన చిత్రపటానికి ఎంపీడీవో పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

హనుమాన్‌జంక్షన్ : జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయమని ఏపీ మాల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దయాల రాజేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద సామాజిక ప్రజా చైతన్య వేదిక ఆధ్వర్యంలో పూలే వర్ధంతిని నిర్వహించారు. జనసేన నాయకులు చలమలశెట్టి రమేష్ బాబు, ఎంపీపీ వై.నగేష్‌తో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు.



రైతన్నా..నీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్

రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

పెనమలూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రైతుల సంక్షేమం, అభివృద్ధికి టీడీపీ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. శుక్రవారం పెనమలూరు మండలంలోని చోడవరం రోడ్డులో జరిగిన రైతన్నా...నీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని రైతులకు పంట దిగుబడి పెంపుపై అవగాహన కల్పించారు. పంట దిగుబడి పెంచడానికి అవసరమైన మెళకువలను అధికారులతో కలిసి రైతులకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు సర్పంచి లింగాల భాస్కర రావు టీడీపీ కూటమి నేతలు కుర్రా నరేంద్ర, కలపాల శ్రీధర్, యేకుల విజయేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : ఇంటిలో ఒంటరిగా నివసిస్తున్న వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం వేలేరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వేలేరుకు చెందిన మారెళ్ల రమేష్(30) ఇంటిలో ఉరివేసుకుని మృతి చెందాడు. ఏడేళ్ల క్రితం భార్య వదిలివెళ్లిపోవడంతో ఒంటరిగా ఉంటున్నాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలాన్ని పరిశీలించిన హనుమాన్‌జంక్షన్ ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



GOLD FINANCE

బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-259782

ప్లాటు అమ్మకం

తాడిగడప సెంటర్‌లో, బందరు రోడ్డును ఆనుకొని 4వ ఇల్లు 960 Sft తూర్పు ఫేసింగ్ డబుల్ బెడ్‌రూమ్ ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర: సెల్: 93999 96959
AJB-259814

స్థలం అమ్మకం

విజయవాడ, పాత 5వ రూట్, ఐటిఐ కాలేజీ బ్యాక్ సైడ్ దక్షిణ ఫేసింగ్ 293 గజాలు గల స్థలం అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర. సెల్ : 93934 75164, 93999 96959
AJB-259817

రియల్ ఎస్టేట్.. ఆఫర్

గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్‌లో సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లు అమ్మకానికి ! 12సం॥ అద్దె గ్యారంటీతో మీ పెట్టుబడికి భద్రత.. 12 నెలల అద్దె అడ్వాన్స్ మరియు ప్రతి రెండు సం॥లకు 10% అద్దె పెరుగదల పక్కా ! బ్యాంక్ లోన్ సదుపాయం. ఇది కేవలం ఇల్లుకాదు – గ్యారెంటీ ఆదాయ మార్గం సంప్ర॥ మానస సెల్: 89774 58385.
AJO-0268072

FLATS FOR SALE

విజయవాడ బందరు రోడ్ బస్ టెర్మినల్ వద్ద, వసిష్ట ఎన్‌క్లేవ్‌లో E/F 3BHK సూపర్ డీలక్స్ ఫ్లాట్ 2050 sft అమ్మకం.UDS 60.5 sq.yards సెల్ : 98663 09134
AJB-235947

PLOTS FOR SALE

విజయవాడ గొల్లపూడి, కంచికచర్ల, పరిటాల ఇబ్రహీంపట్నం, గన్నవరం పరిసర ప్రాంతాల్లో ప్లాట్లు అమ్మదలచిన, కొనదలచిన వారు సంప్రదించండి. : 93947 17262
AJB-259780

LEASE

విజయవాడ, ఓల్డ్ 5 నెంబర్ బస్సు రోడ్డులో, అన్నీ సదుపాయాలతో ప్రస్తుతం నడుపుతున్న ఫార్మసీ ని Lease కి ఇవ్వబడును. సంప్ర : 98488 85659
AJB-259819

WANTED

మచిలీపట్నం, బైపాస్‌రోడ్ లోని కృష్ణవేణి ITI కాలేజీలో పనిచేయుటకు B.Tech ఎలక్ట్రికల్ / ఎలక్ట్రానిక్స్ / మెకానికల్ / కంప్యూటర్ సైన్స్ చదివిన వారు కావలెను. కాలేజి ఆవరణలో ఉచిత వసతి కలదు. 98486 79360
AJB-235692

విజయవాడ, మొగలరాజపురం నందు ఇంటిలో వంట మరియు ఇంటి పని చేయుటకు ఆడ మనిషి కావలెను ఆసక్తికరమైన జీతం ఇవ్వబడును. సంప్రదించండి: సెల్: 83417 15255, 90594 19714
AJB-235799

Kotak నూతన బ్యాంక్ నందు పనిచేయుటకు Rretired. VRS teachers మరియు గృహిణులు కావలెను. అర్హత: SSC To PG. సంప్రదించండి: సెల్: 99660 13779
AJB-235796

హ SF సర్వీస్ నందు పనిచేయుటకు, నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల ఏరియాల్లో సేల్స్ బాయ్స్ కావలెను. జీతం: 15,000/-, TA/DA, Age:19y-24y, Q:10th/ఇంటర్ పాస్/ఫెయిల్, ఇన్సెంటివ్స్. ✆ 93470 90425, 95421 51777
AJB-259818

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి





ఆంధ్రజ్యోతి అందిస్తోంది

ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

సిటీ / జిల్లా ప్రకటనలకు 25% డిస్కౌంట్

జోన్ ప్రకటనలకు 15% డిస్కౌంట్

పటమట : 99854 11868, 1 టౌన్ : 99854 09286
ఎం.జి.రోడ్, గొల్లపూడి : 99854 85777, పెనమలూరు : 99854 09240
మధురానగర్, ఎస్.ఎన్.పురం, గాంధీనగర్ : 99854 11733
గన్నవరం, కంకిపాడు : 99854 11733, 99854 09240

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09240, 99854 11733, 99854 09286

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ కింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234



అదనపు అడ్వకేట్ జనరల్ సాంబశివప్రతాప్‌కు స్వామివారి చిత్రపటం అందిస్తున్న మధుసూదనరావు

సుబ్రహ్మణ్యేశ్వరస్వామి సేవలో అదనపు అడ్వకేట్ జనరల్

మోపిదేవి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మోపిదేవిలోని శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి వారిని హైకోర్టు అడిషనల్ అడ్వకేట్ జనరల్ ఇ.సాంబశివ ప్రతాప్ శుక్రవారం ఉదయం దర్శించుకున్నారు. పుట్టలో పాలు పోసి, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చక బృందం వేదమంత్రాలతో ఆశీర్వచనం పలుకగా, ఆలయ పర్యవేక్షకులు అచ్యుత మధుసూదనరావు ఆలయ మర్యాదలతో సత్కరించి, స్వామివారి ప్రసాదాలను అందించారు.



బర్రంకుల - గణపేశ్వరం వంతెనను ప్రారంభిస్తున్న ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, తూర్పు డెల్టా కమిటీ చైర్మన్ దేవనబోయిన

బర్రంకుల - గణపేశ్వరం వంతెన ప్రారంభం

నాగాయలంక, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మంగలేరు మీడియం డ్రెయిన్‌పై ఎంపీ నిధులు రూ.75 లక్షలతో నూతనంగా నిర్మించిన బర్రంకుల - గణపేశ్వరం వంతెనను శుక్రవారం ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, డీసీ చైర్మన్ బండ్రెడ్డి నాగమల్లిఖార్జునరావు, మండలి వెంకట్రామ్, పీఏసీఎస్ అధ్యక్షుడు తోట శ్రీనివాసరావు, బండ్రెడ్డి మల్లిఖార్జున్, డ్రెయినేజీ శాఖ అధికారులు,గ్రామస్థులు పాల్గొన్నారు. కూటమి ప్రభుత్వానికి ఇరు గ్రామాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



పెదమద్దాలిలో అగ్నిప్రమాదంలో కాలిపోయిన వరి పంట

నిప్పురవ్వలు పడి వరిపంట దగ్ధం

పామర్రు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : వ్యర్థాలను తగులబెట్టడంతో నిప్పురవ్వలు పడి వరిపంట దగ్ధమైన సంఘటన పెదమద్దాలిలో శుక్రవారం జరిగింది. బట్టు సుభద్ర, మున్నంగి రామవరలక్ష్మి, పి.పూర్ణచంద్రరావుకు చెందిన వరి పంట కాలిపోయాయి. పామర్రు అగ్నిమాపక శాఖ అధికారులు మంటలు వ్యాప్తి చెందకుండా నిరోధించారు. కొమరవోలు పరిధిలో జరిగిన పంటనష్టం విలువ దాదాపు రూ1.60 లక్షలుగా అగ్నిమాపక అధికారి ఎన్.రాంబాబు తెలిపారు. మిగిలిన ఇద్దరు రైతులకు దాదాపు రూ.లక్షకు పైగా పంట నష్టం జరిగినట్లు పేర్కొన్నారు.

ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలి

● ఏపీ కౌలు రైతు సంఘం నేతల డిమాండ్

గవర్నర్‌పేట, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో చేతికొచ్చిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఏపీ కౌలు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబులు డిమాండ్ చేశారు. ఎంజీ రోడ్డులోని బాలోత్సవ్ భవన్‌లో శుక్రవారం వారు మీడియాతో మాట్లాడుతూ, వరి పండే ప్రాంతాల్లో కోత మిషన్లు దొరక్క రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెట్టుబడులు పెరిగి, మొంథా తుపాను వల్ల కష్టాలు ఎదుర్కొని రైతులు పంటను నూర్పిడి చేస్తున్నారని అన్నారు. తేమ శాతం 22 వరకు ఉన్నా వెంటనే కొనుగోలు చేస్తామని ప్రభుత్వం ప్రకటనలు గుప్పిస్తూ, నేతలు పర్యటనలు చేస్తున్నారన్నారు. అయితే, క్షేత్రస్థాయిలో పంట కొనుగోలుకు రైతు సేవా కేంద్రాలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బంది ముందుకు రావడం లేదని విమర్శించారు. ప్రభుత్వం చెప్పిన పద్ధతిలో వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, వాతావరణం సరిగా లేని కారణంగా కొన్న వెంటనే మిల్లులకు చేర్చే ఏర్పాట్లు ప్రభుత్వం చేయాలని కోరారు.

టెన్త్ పరీక్ష ఫీజు తుది గడువు 6


మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు డిసెంబరు 6వ తేదీ లోగా పరీక్ష ఫీజు చెల్లించాలని డీఈవో రామారావు తెలిపారు. విద్యార్థి చెల్లించిన పరీక్ష ఫీజు నామినల్ రోల్స్‌ను ప్రధానోపాధ్యాయులు డీఈ వో కార్యాలయానికి పంపాలన్నారు. డిసెంబరు 9 వరకు రూ.50అపరాధ రుసుము, డిసెంబరు 12 వరకు రూ.200 అపరాధ రుసుము, రూ. 500 అపరాధ రుసుముతో డిసెంబరు 15 వరకు పరీక్ష ఫీజు చెల్లించేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. డిసెంబరు 7న నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్ష ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని రామారావు పేర్కొన్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

● రూ.8లక్షలు కొట్టేసిన వైనం

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం లక్ష్మీటాకీసు సెంటర్‌లో నివసిస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగి శ్రావణి సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయి రూ. 8 లక్షలు పోగొట్టుకున్నారు. చిలకలపూడి సీఐ నబి అందించిన వివరాలిలా ఉన్నాయి. సైబర్ నేరగాళ్లు ముందుగా శ్రావణికి ఫోన్ చేసి మీకు లాటరీ తగిలిందని, రూ.4 లక్షలు తమ ఎకౌంట్‌లో వేస్తే రూ.8 లక్షలు ఇస్తామని నమ్మబలికారు. ఆతర్వా త మరో రూ.4లక్షలు వేస్తే మొత్తం రూ.16 లక్షలు ఇస్తామని చెప్పడంతో ఆమె మరో రూ.4లక్షలు వేసింది. మొత్తం రూ.8లక్షలు పోగొట్టుకున్న తర్వాత మోసపో యానని గ్రహించి పోలీసులను ఆశ్రయిం చింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మెగా రిటైల్ క్రెడిట్ అవుట్ రీచ్ ప్రోగ్రాం



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సెంట్రల్ బ్యాంకు రీజినల్ హెడ్ వెంకటేశ్వరరావు

భారతీనగర్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ ఆఫీస్ విజయవాడ ఆధ్వర్యంలో నాగార్జున నగర్‌లోని డైమెండ్ వ్యాలీ గేటెడ్ కమ్యూనిటీలో శుక్రవారం మెగా రిటైల్ క్రెడిట్ అవుట్‌రీచ్ ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. గుంటూరు రీజినల్ హెడ్ ఇ.వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. కస్టమర్లకు సులభమైన, అందుబాటులో ఉండే రిటైల్ లోన్ పరిష్కారాలను అందించేందుకు అవుట్‌రీచ్ కార్యక్రమం ప్రత్యేకంగా నిర్వహించారు. బ్యాంక్‌లు వివిధ రకాల రిటైల్ లోన్ ఉత్పత్తులను ప్రదర్శించాయి సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ రీజినల్ ఆఫీస్‌కు చెందిన సభ్యులు సతీష్‌బాబు, అన్ని బ్రాంచ్‌ల మేనేజర్లు, గుంటూరు, విజయవాడ రీజియన్ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

● మత్తుపదార్థాలకు వాడే సూదులే హెచ్ఐవీకి మూల కారణం

● హెచ్ఐవీ బాధితుల పట్ల వివక్ష చూపొద్దు : మంత్రి సత్యకుమార్ యాదవ్



ఎయిడ్స్ నియంత్రణ మండలి కార్యక్రమంలో మాట్లాడుతున్న వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ద్రవ్యాలను సూదుల ద్వారా తీసుకోవడం వలనే యువత హెచ్ఐవీ బారిన పడుతోందని, వీటికి యువత దూరంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం ఓ హోటల్‌లో హెచ్ఐవీ బాధితులతో క లిసి అల్పాహారం చేసి, వారిలో ఆత్మస్థైర్యాన్ని నిం పారు. ప్రతి ఏటా డిసెంబరు 1న జరిగే ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, హెచ్ఐవీ బాధితుల పట్ల వివక్ష చూపరాదన్నారు. వారు కూడా సమాజంలో భాగస్వాములేనని తెలియజేసేలా ఎయి డ్స్ నియంత్రణ సంస్థ నిర్వహించిన కార్యక్రమానికి హాజరై వారి యోగక్షేమాలు, చదువు గురించి అడిగి తెలుసుకున్నారు. వారికి మంత్రి స్వయంగా ఆహారం వడ్డించి వారితోనే కూర్చుని తిన్నారు. పెద్దలు తెలిసీ తెలియక చేసిన తప్పులకు చిన్నారులు బాధపడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. హెచ్ఐవీ సోకినప్పటికీ రోగులు ఆందోళన చెందవద్దని, వైద్యుల సిఫార్సు మేరకు ప్రభుత్వం ఉచితంగా అందించే యాంటీ రిట్రో వైరల్ (ఏఆర్‌టీ) మందులను వాడాలని సూచించారు. బహిరంగ మార్కెట్లో ఖరీదైన మందులను ప్రభుత్వం హెచ్ఐవీ వ్యాధిగ్రస్తుల సంక్షేమాన్ని దష్టిలో పెట్టుకుని ప్రతినెలా ఉచితంగా అందజేస్తోందన్నారు. ఏఆర్‌టీ మందులు వాడితే రోగుల జీవన ప్రమాణం మెరుగుపడుతుందన్నారు. ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.నీలకంఠరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉత్తమ మార్కులు సాధించిన హెచ్ఐవీ విద్యార్థులకు మంత్రి బహుమతులు అందజేశారు. తెలుగు నెట్‌వర్క్ పాజిటివ్ పీపుల్ అధ్యక్షుడు రామ్మోహనరావు, ఎయిడ్స్ నియంత్రణ సంస్థ సంయుక్త సంచాలకులు డాక్టర్ మంజుల, సీనియర్ అధికారి రాజేంద్ర ప్రసాద్, చేయూత జిల్లా అధ్యక్షురాలు రేణుల తదితరులు పాల్గొన్నారు.

మహిళకు అభినందన

తనకు తల్లి ద్వారా, తన భర్తకు రక్త మార్పిడి ద్వారా హెచ్ఐవీ సోకిందని ఓ మహిళా ఉద్యోగి తెలిపింది. తామిద్దరం క్రమం తప్పకుండా మందులు వాడుతూ ఆరోగ్యంగా ఉన్నామన్నారు. వైద్యుల సూచనల మేరకు తన బిడ్డకు హెచ్ఐవీ సోకకుండా అవసరమైన మందులను వాడుతున్నట్టు తెలిపారు. ఆమె ధైర్యాన్ని అభినందించిన మంత్రి ప్రత్యేక బహుమతి అందజేశారు.

విద్యార్థిపోరు ఉద్రిక్తం

● మంత్రి లోకేశ్ ఇంటి ముట్టడి యత్నం ● అడ్డుకున్న పోలీసులు ● రోడ్డుపై బైఠాయించి నినాదాలు



ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలను అడ్డుకుంటున్న పోలీసులు, రోడ్డుపై బైఠాయించి నినాదాలు చేస్తున్న ఎస్ఎఫ్ నేతలు

ధర్నాచౌక్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): విద్యారంగ సమస్యల పరిష్కారానికి అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో శుక్రవారం చేపట్టిన విద్యార్థి పోరు కార్యక్రమంలో తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. తొలుత జరిగిన సభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు జి.వలరాజు, బందెల నాజర్‌జీ మాట్లాడుతూ అక్టోబరు 22 నుంచి ఈనెల 12 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి విద్యార్థుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించామన్నారు. నారా లోకేశ్ యువగళంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా విద్యార్థులను మోసం చేస్తున్నారని విమర్శించారు. విద్యా సంస్థల్లో రాజకీయ ప్రసంగాలు ఉండకూడదని నియంతృత్వంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. వైద్య విద్యను కాపాడాలని, పీపీపీ విధానాన్ని వెనక్కు తీసుకోకుంటే విద్యార్థి ఉద్యమం తప్పదని హెచ్చరించారు. జూనియర్ కళాశాల విద్యను నారాయణ, శ్రీచైతన్య వంటి కార్పొరేట్ సంస్థలకు అమ్ముతున్నారని ఆరోపించారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా చలో అసెంబ్లీకి ఏఐఎస్ఎఫ్ జెండా వస్తుందన్నారు. సంఘం రాష్ట్ర ఆఫీస్ బేరర్స్ మస్తాన్ షరీ ఫ్, బండి చలపతి, నాగభూషణ్, నవ్యశ్రీ, సాయికుమార్, రవికుమార్, రాష్ట్రకార్యవర్గ సభ్యులు కె.కార్తీక్, హనుమంతు, ప్రతాప్, నాగరాజు,శేషం మహేం ద్ర, మాధవ్, ప్రవీణ్, బాబ్జీ, రవి, యామిని, భవిత, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ నేతలు పోలీసుల మధ్య తీవ్ర తోపులాట

ధర్నాచౌక్ నుంచి మంత్రి నారా లోకేశ్ ఇంటి ముట్టడికి బయలుదేరిన నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వీరి మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను దాటుకుని వెళ్లిన వారిని మరో రోడ్డులో ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద పోలీసులు నిలువరించారు. దాంతో అక్కడే రోడ్డుపై బైఠాయించారు. మంత్రి నారా లోకేష్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. పోలీసుల నిర్బంధాలతో విద్యార్థి పోరాటాలను ఆపలేరని తెలిపారు.



లెజెండ్ సైకియాట్రి అవార్డు అందుకుంటున్న డాక్టర్ రామసుబ్బారెడ్డి

డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డికి లెజెండ్ సైకియాట్రి అవార్డు

విజయవాడ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జరిగిన జాతీయ మానసిక వైద్యుల వార్షిక సమావేశంలో విజయవాడకు చెందిన ప్రముఖ మానసిక వైద్యుడు డాక్టర్ ఇండ్ల రామ సుబ్బారెడ్డిని లెజెండరీ ఆఫ్ సైకియాట్రి అవార్డుతో సన్మానించారు. మానసిక వైద్య రంగంలో గత నాలుగు దశాబ్దాలకు పైగా సేవలందించినందుకు గాను ఈ అవార్డు లభించింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ఈ అవార్డు అందుకున్న తొలి సైకియాట్రిస్టుగా డాక్టర్ ఇండ్ల నిలిచారు. జాతీయ మానసిక వైద్యుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ మృగేష్ వైష్ణవ్, కార్యదర్శి డా. అరున్ మోర్వాలే, అధిక సంఖ్యలో వైద్యులు పాల్గొన్నారు.

ఫైనాన్సియల్ సిటీగా అమరావతి

● అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ జాస్తి వీరాంజనేయులు

విజయవాడ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : భవిష్యత్తులో అమరావతి ఫైనాన్సియల్ సిటీ దేశంలో అగ్రగామిగా నిలుస్తుందని, కూటమి ప్రభుత్వం వినూత్నమైన నగరాన్ని నిర్మిస్తుందని అమరావతి అభివృద్ధి కమిటీ చైర్మన్ జాస్తి వీరాంజనేయులు అన్నారు. అంతకుముందు రాజధాని అమరావతిలో శుక్రవారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం జాస్తి మాట్లాడుతూ, భవిష్యత్తులో వేలాదిగా అమరావతిలో ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశముందన్నారు.

కిడ్నీ బాధిత మహిళ మృతి



ఎ.కొండూరు, నవంబర్ 28 (ఆంధ్రజోతి) : ఎ.కొండూరులోని చైతన్య నగర్‌కు చెందిన బాణావతు పీరీ (73) గత కొంత కాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతోంది. డాక్టర్ సలహా మేరకు ఆమె మందులు వాడుతోంది. పీరీ ఇంటి వద్దనే శుక్రవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్షలాది రూపాయిలు ఖర్చు చేసి వైద్యం చేయించుకున్నా ప్రాణాలు దక్కలేదని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఎం నేతలు ఆనందరావు, వెంకటేశ్వరావు, కూమార్ నాయక్ డిమాండ్ చేశారు.



విజయవాడ కోర్టుకు హాజరైన దేవినేని ఉమా, గొల్లపూడి టీడీపీ నేతలు

ఒకే రాజధాని అమరావతి ఉద్యమంలో దేవినేని ఉమా, టీడీపీ నేతలు కోర్టుకు హాజరు

గొల్లపూడి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రాజధానిగా అమరావతిని కొనసాగించాలని డిమాండ్ చేస్తూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతులు చేపట్టిన చలో అసెంబ్లీ, ధర్నా, ఎన్టీఆర్ ఆరోగ్య విశ్వవిద్యాలయం పేరు మార్పునకు నిరసన, జక్కంపూడి కాలనీలో నిరసన ర్యాలీలకు సంబంధించి నమోదు చేసిన వివిధ కేసుల్లో శుక్రవారం విజయవాడ కోర్టుకు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుతో, టీడీపీ నాయకులు హాజరయ్యారు. 2019-2024 మధ్య కాలంలో వైసీపీ ప్రభుత్వం అక్రమంగా కేసులు బనాయించడంతో విజయవాడ చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో హాజరైనట్లు వారు తెలిపారు. దేవినేని ఉమా వెంట టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, ఏఎంసీ చైర్మన్ నర్రా వాసు, నేతలు నూతులపాటి వెంకటేశ్వరరావు, చిగురుపాటి నాగరాజు, కోగంటి సూరిబాబు, ఎం. వెంకటేశ్వరరావు, షేక్ కరిముల్లా, రంగినేని నరేంద్ర, తదితరులు ఉన్నారు.



ఒప్పంద పత్రాలతో జయప్రద ఫౌండేషన్ చైర్మన్ టీడీ జనార్దన్, కలెక్టర్ జి.లక్ష్మీశ తదితరులు

65 వేల మందికి వైద్యసేవలు

● జయప్రద ఫౌండేషన్ చైర్మన్ టీడీ జనార్దన్

విజయవాడ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): జయప్రద ఫౌండేషన్ ద్వారా 65 వేల మందికి వైద్యసేవలు అందించామని జయప్రద ఫౌండేషన్ చైర్మన్ టీడీ జనార్దన్ తెలిపారు. పలు ఆసుపత్రి యాజమాన్యాలతో జయప్రద ఫౌండేషన్ ఒప్పందం చేసుకున్నట్టు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం జయప్రద ఫౌండేషన్ నూతన యాప్‌ను ఆవిష్కరించామన్నారు. ఆంకాలజీ క్యాన్సర్ స్క్రీనింగ్‌కు సంబంధించిన వైద్యసేవలు అందించడం కోసం ఒమేగా ఆసుపత్రితో ఒప్పందం జరిగిందన్నారు. దీనితో పాటు రక్తనాళాలకు సంబంధించిన వైద్యసేవల కోసం నేత్ర చికిత్సాలయం వారితో, దంత పరీక్షలకు సంబంధించిన వైద్య సేవల కోసం హ్యాపీ డెంటల్ యాజమాన్యంతో అవగాహన ఒప్పందం కలెక్టర్ జి.లక్ష్మీ శ సమక్షంలో జరిగిందన్నారు. అమరావతి, విజయవాడ రౌండ్ టేబుల్ సంస్థలు కూడా సహకారం అందిస్తామని చెప్పినట్టు వెల్లడించారు.

పేద కుటుంబాలను దత్తత తీసుకోవాలి

● ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

● ఘనంగా బొండాడ రాఘవేంద్రరావు జన్మదినోత్సవం



వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న బొండాడ రాఘవేంద్రరావు, ఎంపీ బాలశౌరి, ఎమ్మెల్యే మండలి

నాగాయలంక, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : పీ-4 పథకంలో పర్రచివర గ్రామంలో గుర్తించిన 21 కుటుంబాలను బొండాడ ఫౌండేషన్ దత్తత తీసుకోవాలని ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్దప్రసాద్ బొండాడ గ్రూపు సంస్థల సీఎండీ బొండాడ రాఘవేంద్రరావును కోరారు. రాఘవేంద్రరావు 51వ పుట్టిన రోజు స్వగ్రామం పర్రచివరలో శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బొండాడ ఫౌండేషన్ చైర్ పర్సన్ బొండాడ నీలిమ అధ్యక్షత వహించారు. బొండాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని ఎంపీ, ఎమ్మెల్యేలు బొండాడతో కలసి ప్రారంభించారు. మణిపాల్ హాస్పటల్ వైద్య బృందం 900 మంది మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు చేశారు. బొండాడ కేక్‌ను కట్ చేసి జన్మదినోత్సవం జరుపుకున్నారు. ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామంలో రూ.34 లక్షలతో సిమెంట్ రోడ్లు వేశామన్నారు. రూ. 2.50 కోట్లతో గణపేశ్వరం నుంచి పర్రచివర వరకు ఆర్ అండ్ బి రోడ్డు నిర్మించామన్నారు. పర్రచివర నుంచి దీనదయాళ్‌పురం రహదారి నిర్మాణం కోసం రూ.5 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. బొండాడ ఫౌండేషన్ నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకోవటంతోపాటు అవనిగడ్డలో పరిశ్రమలను ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. బాలశౌరి మాట్లాడుతూ సీఎస్ఆర్ నిధులతో రాఘవేంద్రరావు జన్మభూమిలో పలు సేవా కార్యక్రమాలు చేయటం అభినందనీయమన్నారు. పర్రచివరలో కెనరా బ్యాంక్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. సీఎండి రాఘవేంద్రరావు మాట్లాడుతూ 2012లో పర్రచివర గ్రామంలో రూ.46 లక్షలతో ఎల్ఈడీ వీధి లైట్లను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వం, ప్రజాప్రతినిధుల సహకారాలతో గ్రామాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, మండలి వెంకట్రామ్, భోగాది రమాదేవి, మండవ బాలవర్ధిరావు, కూటమి నేతలు పాల్గొన్నారు.

హెల్మెట్ తప్పనిసరితో తగ్గిన మరణాలు



బార్ అసోసియేషన్‌లో మాట్లాడుతున్న సీపీ రాజశేఖర్‌బాబు

విజయవాడ లీగల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ప్రజలు హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వలన మరణాలు తగ్గాయని, సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల శాతం తగ్గిందని పోలీసు కమిషనర్ ఎస్‌వీ రాజశేఖర్‌బాబు అన్నారు. బెజవాడ బార్ అసోసియేషన్‌లో శుక్రవారం సీపీ, సైబర్ క్రైమ్స్ డీసీపీ కృష్ణ ప్రసన్నలు సైబర్ క్రైమ్ నేరాలపై న్యాయవాదులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ హెల్మెట్ వాడకం తప్పనిసరి చేయడంతో 87 శాతం మరణాలు తగ్గాయన్నారు. సీసీ కెమేరాలు కూడా నలుమూలల పెట్టడం వలన నేరాల శాతం తగ్గిందన్నారు. సైబర్ క్రైమ్స్ డీసీపీ కృష్ణప్రసన్న మాట్లాడుతూ సైబర్ క్రైమ్‌లు ఎలా వుంటాయి, ఏ విధంగా ప్రజలను మోసం చేస్తున్నారో వివరించారు. ఉద్యోగాల పేరిట, పెట్టుబడుల పేరిట చేసే మోసాలు, డిజిటల్ అరెస్టు మోసాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. బెజవాడ బార్ అధ్యక్షుడు ఏకే బాషా మాట్లాడుతూ సైబర్ మోసాలకు గురైనప్పుడు తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా కాపాడుతున్న సీపీ, డీసీపీకి బాషా కృతజ్ఞతలు తెలియజేశారు. సీపీ రాజశేఖరబాబును న్యాయవాదులు ఘనంగా సత్కరించారు. బార్ కార్యవర్గసభ్యులు కె.వి.రంగారావు, పిళ్లా శ్రీనివాస్, పి.రాజ్యలక్ష్మి, టి.వరాహలక్ష్మి, అనురాధ, బార్ కౌన్సిల్ సభ్యులు చలసాని అజయ్‌కుమార్, సీనియర్ న్యాయవాది వేముల హజరత్తయ్య గుప్తా, పాల్గొన్నారు.

యూపీఎస్సీ పరీక్షలో ముఖ గుర్తింపు విధానం

● ఈపీఎఫ్‌వో ఉద్యోగాల భర్తీ పరీక్ష ఏర్పాట్లపై సమీక్ష

కలెక్టరేట్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) :ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్‌ఓ)లో ఉద్యోగాల భర్తీకి నిర్వహిస్తున్న పరీక్షలో యూపీఎస్సీ తొలిసారిగా ము ఖ గుర్తింపు (ఫేస్ అథెంటికేషన్) విధానాన్ని అమలు చేస్తోందని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సహాయక ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ /అకౌంట్ ఆఫీసర్ పరీక్ష నిర్వహణపై సంయుక్త కలెక్టర్ ఎస్.ఇలక్కియాతో కలిసి కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో పరీక్షా కేంద్రాల సూపర్‌వైజర్లు, అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ లక్ష్మీశ మా ట్లాడుతూ 30వ తేదీన ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు నగరంలోని 15 కేంద్రాలలో ఈపీఎఫ్‌ఓ పరీక్ష జరుగుతుందని చెప్పారు. నగరంలో మొత్తం 5860 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవనున్నారని తెలియజేశారు. ముఖ గుర్తింపు విధానం మొదటిసారిగా అమలు చేస్తున్నందున సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించాలని, పరీక్షా కేంద్రాలకు విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. దివ్యాంగ అభ్యర్థులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని, చక్రాల కుర్చీలు అందుబాటులో వుంచాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య బృందాలను ఏర్పాటు చేయాలని, పోలీసు భద్రత కల్పించాలని ఆదేశించారు. దేశవ్యాప్తంగా 1300 కేంద్రాలలో జరిగే ఈ పరీక్షకు 5.4 లక్షల మంది హాజరవనున్నారని చెప్పారు. ఈ సమావేశంలో యూపీఎస్సీ ఇన్స్‌పెక్టింగ్ అధికారి అరుణ్ ఖురానా, డీఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, విజయవాడ ఆర్డీఓ కావూరి చైతన్య, పరీక్షా కేంద్రాల సూపర్‌వైజర్లు, పోలీసు, విద్యుత్, పోస్టల్, వైద్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	127, 136, 147
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ. 640	



భీమేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.3.85 లక్షలు

గుడివాడ, నవంబరు28(ఆంధ్రజ్యోతి) : స్థానిక బంటుమిల్లిరోడ్డులో వేంచేసియున్న గంగాపార్వతీ సమేత భీమేశ్వరస్వామి దేవస్థాన హుండీ లెక్కింపు ద్వారా రూ.3,85,082ల ఆదాయం సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కందుల వేణుగోపాలరావు తెలిపారు. స్థానిక దేవస్థాన ఆవరణలో దేవాదాయశాఖ గుడివాడ తనిఖీదారు ఉయ్యూరు సుధాకర్ పర్యవేక్షణలో ఉత్సవ కమిటీ చైర్మన్ పట్టపు చిన్నా, సభ్యుల సమక్షంలో నాలుగు నెలల 17రోజుల కాలానికి హుండీని లెక్కించారు. దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ సిబ్బంది



మొవ్వలో టైలరింగ్ శిక్షణా తరగతులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కుమార్ రాజా

స్వయం ఉపాధి నైపుణ్యాలు పెంచుకోవాలి

కూచిపూడి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు స్వయం ఉపాధి నైపుణ్యాలు పెంచుకుని ఆర్థిక స్వావలంభన దిశగా ఎదగాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మొవ్వ వీఎస్ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో టైలరింగ్ ప్రాక్టికల్ శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించిన అనంతరం విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. మహిళా విద్యార్థులు టైలరింగ్‌లో అనుభవ పూర్వక, మార్కెట్‌లో ఉపయోగపడే నైపుణ్యాలు పెంపొందించుకోవటం ద్వారా ఆత్మ విశ్వాసం, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయని తెలిపారు. ఫ్యాషన్ రంగంలో రాణించటానికి ఆస్కారం ఉంటుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ మాధవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యులు పరిశుద్ధ రాజు, ఎంపీడీవో సుహాసిని, పి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో అన్నదాతలు

- భయపెడుతున్న తుఫాను హెచ్చరికలు
- ఆర్ఎస్‌కేల చుట్టూ ప్రదక్షిణలు
- పట్టించుకోని అధికారులు

(పామర్రు - ఆంధ్రజ్యోతి): అహర్నిశలు కష్టపడి పండించిన పంటను ప్రకృతి వైపరీత్యాలనుంచి కాపాడుకోవడానికి, పంటను అమ్ముకోవడానికి రైతులను ఏదో ఒక అవరోధం వెంటాడుతూనే ఉంది. మొన్న మొంథా తుఫాన్ ప్రభావం మరవక ముందే.. అన్నదాతలను మరోసారి తుఫాను హెచ్చరిక కలవరానికి గురిచేస్తోంది. ప్రస్తుతం ఆకాశం మేఘావృతమై, చలి తీవ్రత పెరగడంతో గ్రామాల్లో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఏటా పంట చేతికొచ్చే నవంబరు, డిసెంబరు నెలల్లో తుఫాన్ల తాకిడి అధికంగా ఉంటుంది. ఫలితంగా ఆరుగాలం శ్రమించి పండించిన పంట నీటిపాలవుతుందనే అవేదనతో రైతన్న దిగాలు చెందుతున్నాడు. మరోపక్క గడిచిన వారం రోజుల నుంచి మండల పరిధిలో వేలాది ఏకరాల్లో యంత్రాలతో కోసిన వరి ధాన్యం జాతీయ రహదారులపై ఆరబోసిన అన్నదాతలు వాటిని ప్రభుత్వానికి అమ్ముకునేందుకు సంబంధిత ఆర్‌ఎస్‌కేలు, తహసీల్దార్ కార్యాలయాల చుట్టూరా ప్రదక్షిణలు చేస్తూ ఆకాశం వైపు చూస్తూ, పంటకు కాపలా కాస్తూ కాలం గడిపేస్తున్నారు. రైతులు రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని రెండు రోజుల కిందట రాష్ట్ర మంత్రి పార్థసారథి తన కాన్వాయ్ ఆపి రైతుల సమస్యలను అడిగితెలుసుకుని సంబంధిత జిల్లా ఉన్నతాధికారులకు ఫోన్లో తక్షణమే అన్నదాతల సమస్యలను పరిష్కరించాలని ఆదేశించినప్పటికీ ప్రయోజనం లేదని పలువురు కౌలు రైతులు వాపోతున్నారు.



పామర్రు-విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై ఆరబెట్టిన ధాన్యం

పెట్టుబడి సైతం రాని పరిస్థితి



మొంథా తుఫాన్ ప్రభావంతో దిగుబడులు తగ్గి ఇప్పటికే పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితి నెలకొంది. మరోమారు తుఫాన్ వచ్చి దెబ్బతింటే కోలుకోలేని పరిస్థితి. తక్షణమే రోడ్డుపై ఆరబెట్టిన ధాన్యం ప్రభుత్వం కోనుగోలు చేయాలని వేడుకుంటున్నా.

చాట్ల శైలజ , కౌలురైతు

అధికారులు పట్టించుకోవడం లేదు



రెండురోజుల క్రితం మంత్రి పార్థసారథి రోడ్లపై ఆరబోసిన ధాన్యం రాశులను చూసి తన కాన్వాయ్ నిలుపుదల చేసి రైతుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా అధికారులకు ఫోన్‌లో ఆదేశించారు. మూడురోజులైనప్పటికీ స్థానిక అధికారులు పట్టించుకోవడంలేదు.

శ్రీనివాసరావు, కౌలురైతు

సిఫార్సులుంటేనే సరుకు కదిలేది



దళారులు, రాజకీయనేతల సిఫార్సులుంటేనే ధాన్యం రవాణాకు అవసరమైన వాహనాలు, ఇతర సౌకర్యాలు లభ్యమవుతున్నాయి. లేనివారి పరిస్థితి పట్టించుకునేవారేలేరు. వర్షాలకు రంగుమారిన ధాన్యం కొనే ప్రసక్తిలేదంటున్నారు.

పి.నాగశివ, రైతు



రైల్వే వ్యాగన్‌లకు ధాన్యం బస్తాలు ఎక్కిస్తున్న జేసీ నవీన్ కుమార్

అవసరమైన మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

● జేసీ నవీన్ కుమార్

గుడివాడ రూరల్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గుడివాడలో అవసరమైన మేరకు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని జేసీ నవీన్ కుమార్ తెలిపారు. శుక్రవారం రాత్రి ధాన్యాన్ని గుడివాడలో ఉన్న రైల్వే వ్యాగన్‌లలో తరలించారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే స్టేషన్‌కు వెళ్లి రైల్వే బాక్సులను పరిశీలించారు. ఏఏ మండలాల నుంచి ఎన్ని క్వింటాళ్ల ధాన్యం సేకరించారో ఆర్డీవో సుబ్రహ్మణ్యంను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గుడివాడ డివిజన్ పరిధిలో 8165 క్వింటాళ్ల ధాన్యం స్వీకరించినట్లు తెలిపారు. 21 రైల్వే వ్యాగన్ల ద్వారా పట్టాభి అగ్రో ఫుడ్ ఏజెన్సీ కాకినాడ జిల్లాలోని పెద్దాపురానికి పంపినట్లు తెలిపారు. మరలా శనివారం ఉదయం 8 గంటలకు కొన్ని వేల క్వింటాళ్ల ధాన్యాన్ని గుడివాడ డివిజన్ నుంచి కొనుగోలు చేసి తరలిస్తామని, ప్రతి రైతు నుంచి ధాన్యం సేకరిస్తామని, రైతులు ధైర్యంగా ఉండాలని సూచించారు.ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసీల్దార్ కిరణ్, పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధే కూటమి లక్ష్యం

● ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

నందివాడ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని గుడివాడ నియోజకవర్గ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. మండలంలోని వెంకట రామాపురంలో శుక్రవారం వెనిగండ్ల రాము ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో కూటమి నాయకులతో కలసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించి సమస్యలు తెలుసుకున్నారు. అర్జీలు అందించేందుకు రామాపురం చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పోటెత్తారు. అర్జీల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టారు. సాంకేతిక, ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలు తెలుసుకునేందుకే ముందస్తు ప్రణాళికతో గ్రామాల్లో ప్రజావేదిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, బూరగడ్డ శ్రీకాంత్, మార్కెట్ యార్డు చైర్మన్ రవికుమార్, చేకూరి జగన్మోహనరావు, సన్యాసిరావు, రాధాకృష్ణ, కాకరాల సురేష్, యలమంచిలి సతీష్, ఏసుపాదం, సీతయ్య, తహసీల్దార్ గురుమూర్తి రెడ్డి, ఎంపీడీవో మల్లేశ్వరి, సుధీర్, భవాని, వివిధ శాఖల అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

రైతులు అప్రమత్తంగా ఉండాలి

● తహసీల్దార్ శ్రీను నాయక్

పెదపారుపూడి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): వాతావరంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు రైతులు అప్రమత్తంగా ఉండి , తమ పంటను కాపాడుకోవాలని తహసీల్దార్ శ్రీను నాయక్ పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోయే దిత్వా తుఫాన్ దృష్ట్యా రైతుల యొక్క ధాన్యానికి తగు రక్షణ కల్పించటం, వేగవంతంగా ధాన్యం కొనుగోలు చేయ టం లేదా గిడ్డంగులకు తరలించటం కార్యక్రమాలు ప్రభుత్వపరంగా చేపట్టామన్నారు. రైతు లు అధైర్య పడవద్దని, తయారైన ధాన్యాన్ని మాత్రమే కోయాలన్నారు. ధాన్యం తడవకుండా రాశులు పోసిన రైతులకు ధాన్యం తడవకుండా టార్పాలిన్ పట్టాలను అందజేయనున్నామన్నారు. ఈదులమద్దాలిలో వ్యవసాయశాఖ వారితో కలసి రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో రాజబాబు, పీఏసీఎస్ కార్యదర్శి నాగరాజు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీను నాయక్

రైతుల సంక్షేమమే ధ్యేయం : పొట్లూరి

గుడ్లవల్లేరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : రైతుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని గుడ్లవల్లేరు మార్కెట్ కమిటీ చైర్మన్ పొట్లూరి రవికుమార్ పేర్కొన్నారు. రైతన్నా - మీకోసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుడ్లవల్లేరులో పలువురు రైతులను కలసి రైతన్న సేవలో మన మంచి ప్రభుత్వం కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ గుడ్లవల్లేరు అధ్యక్షుడు వల్లభనేని రంగబాబు, వల్లూరుపల్లి వెంకటేశ్వరరావు, చాపరాల సుధాకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.



రైతులకు మీకోసం కరపత్రాలను అందచేస్తున్న ఏఎంసీ చైర్మన్ రవికుమార్

అంగన్వాడీ కేంద్రంలో ఆహారం నాణ్యతపై విచారణ

గుడ్లవల్లేరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఉలవలపూడి అంగన్వాడీ కేంద్రంలో పురుగులు పట్టిన పప్పు ఇచ్చారన్న గ్రామ సర్పంచ్ పామర్తి కన్నె భాస్కరరావు మండలపరిషత్ సమావేశంలో చేసిన ఆరోపణలపై శుక్రవారం చైల్డ్ డవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారి (సీడీపీవో) పద్మావతి విచారణ నిర్వహించారు. ఉలవలపూడిలోని అంగన్వాడీ కేంద్రంలో ఆమె సూపర్‌వైజరు నజీరున్నీసాతో కలిసి విద్యార్థుల తల్లులతో సమావేశం నిర్వహించి విచారణ చేపట్టారు. నాణ్యతగల సరకులే అందజేశారని లబ్ధిదారులు వెల్లడించారని పద్మావతి తెలిపారు. ఇకపై ఎప్పుడైనా అంగన్వాడీకి సరఫరా చేసే సరకులు నాణ్యతగా లేకుంటే ఆ సరుకును తీసుకోకుండా అధికారులకు సమాచారం ఇవ్వాలని అంగన్వాడీ కార్యకర్తలకు ఆమె సూచించా రు. కాగా సర్పంచ్ కోరిన విధంగా ఉలవలపూడిలోనే కాక మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సీడీపీవో, సూపవైజర్ల ఫోన్‌నెంబర్లతో కూడిన పోస్టర్లను ప్రజలకు అందుబాటులో ప్రదర్శించారు.



ఉలవలపూడిలో తల్లులను విచారిస్తున్న పద్మావతి

గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌లపై అవగాహన తప్పనిసరి

● సీఐ జె.ఆర్.కె. హనీష్

గుడివాడ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ గురించి బాలికలు తెలుసుకోవాలని, స్వీయరక్షణ పద్ధతులను నేర్చుకోవాలని, ఎటువంటి పరిస్థితులనైన ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని టూటౌన్ సీఐ జె.ఆర్.కె హనీష్ తెలిపారు. శుక్రవారం స్థానిక సిద్ధార్థ పబ్లిక్ స్కూల్‌లో జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆదేశాల మేరకు, డీఎస్పీ ధీరజ్‌వినీల్ పర్యవేక్షణలో గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, పోక్సో యాక్టు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో నేరాల నుంచి రక్షించుకోవడం కోసం విద్యార్థులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్‌కు బానిస అవకూడదన్నారు. బాలికలకు స్వీయరక్షణ అవసరమన్నారు. ఎ టువంటి సమస్య వచ్చిన వెంటనే పోలీసులను సంప్రదించాలని, 112కు కాల్ చేయాలని సీఐ తెలిపారు.



సమావేశంలో మాట్లాడుతున్న సీఐ హనీష్



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

వరిపంట దగ్ధం

పెదపారుపూడి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): గుర్తు తెలియని వ్యక్తి సిగరెట్ కాల్చి పడవేయటంతో వరి పంట దగ్ధమైన ఘటన శుక్రవారం జమిదింటకుర్రు గ్రామంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని జమిదింటకుర్రులో ఓ గుర్తు తెలియని వ్యక్తి సిగరెట్ కాల్చి పడవేయటంతో కౌలు రైతు పునుకొల్లు వెంకట రమాదేవికి చెందిన 2.25 ఎకరాల వరి పంట అగ్నికి ఆహుతైంది. స్థానికుల సమాచారం మేరకు సంఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపకశాఖ సిబ్బంది మంటలను అదుపు చేశారు. సుమారు రూ. 75వేల విలువగల పంటకు నష్టం వాటిల్లిందని వీఆర్వో దానియేలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

పామర్రు : కారు ఢీకొనడంతో ఒ వ్యక్తి మృతి చెందిన సంఘటన జుజ్జువరంలోని మచిలీపట్నం-విజయవాడ ప్రధాన జాతీయ రహదారిపై శుక్రవారం చోటుచేసుకుంది. జుజ్జువరానికి చెందిన వీరంకి గంగాధరరావు(పండు) అనే వ్యక్తిని విజయవాడనుంచి మచిలీపట్నం వెళ్తున్న కారు బలంగా ఢీకొంది. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతిదేహాన్ని పోస్టుమార్ట నిమిత్తం సమీపంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని వారి కుటుంబసభ్యులకు అప్పగించి, కేసున మోదు చేసిదర్యాప్తు చేస్తున్నట్టు ఎఎస్సై అన్సారీ తెలిపారు.

ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తాం

కూచిపూడి : రైతులు నూర్చిన ప్రతి ధాన్యపు గింజనూ కొనుగోలు చేస్తామని, రైతులు అధైర్యపడవద్దని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పేర్కొన్నారు. మొవ్వలో రైతులు నూర్చిన ధాన్యాన్ని ఆయన పరిశీలించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. రైతు సేవా కేంద్ర సిబ్బంది రైతులను ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా వారికి సత్వర సేవలు అందించాలని కోరారు. తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రామలింగేశ్వరరావు, తులసీ దాస్, శివాజీ పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో బాలోత్సవాలు నేటి నుంచి

గుడివాడ : గుడివాడ బాలోత్సవాన్ని ఈ నెల 29, 30తేదీల్లో స్థానిక రాజేంద్రనగర్‌లోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్టు బాలోత్సవం కమిటీ గౌరవాధ్యక్షుడు కోగంటి ఆంజనేయులు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మాంటిస్సోరి పాఠశాలలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పిల్లల్లో నైతిక విలువలు, ఐకమత్యం పెంపొందించడానికి బాలోత్సవాలు దోహదపడతాయన్నారు. గుడివాడ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి పి.గాయత్రి గుడివాడ బాలోత్సవాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. బాలోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సైక్లోథాన్-2025ను జయప్రదం చేయాలి

● యలవర్తి శ్రీనివాసరావు

గుడివాడ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్ స్టేడియం కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న గుడివాడ సైక్లోథాన్-2025ను ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం స్థానిక స్టేడియం ఆవరణలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారిని అరికట్టేందుకు సైకిల్ క్లబ్, ఐఎంఏ, ఎన్టీఆర్ స్టేడియం కమిటీల ఆధ్వర్యంలో నిర్వహించనున్న సైక్లోథాన్ ర్యాలీని స్థానిక ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ ర్యాలీలో ఈగల్ టీమ్, ఐజీ రవికృష్ణ, కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులు పాల్గొంటారని పేర్కొన్నారు. మూడు కేటగిరిల్లో నిర్వహించే ర్యాలీలో 15 సంవత్సరాలపైబడిన వారికి 10 కిలోమీటర్లు, 15 సంవత్సరాల లోపు వారికి, 60 ఏళ్లు దాటినవారికి 5 కిలోమీటర్లు మేర సైక్లోథాన్ పోటీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేడియం కమిటీ సంయుక్త కార్యదర్శి కిలారపు రంగప్రసాద్, ఐఎంఏ గుడివాడ శాఖ అధ్యక్షుడు డాక్టర్ మాగంటి శ్రీనివాస్, సభ్యులు డాక్టర్ పొట్లూరి వంశీకృష్ణ, నర్రా రత్నశేఖరరావు, శ్రీనివాసరావు, ప్రొఫెసర్ వీరేంద్ర, పట్టణ సీఐలు కొండపల్లి శ్రీనివాస్, జె.ఆర్.కె హనీష్, సైక్లింగ్ క్లబ్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

వీరాంజనేయస్వామి దేవస్థాన హుండీ లెక్కింపు నేడు

పామర్రు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని ఉండ్రపూడి-పోలవరం అడ్డరోడ్డు వద్ద వేంచేసి యున్న వీరాంజనేయ దేవస్థానం హుండీ లెక్కింపు ఈనెల 29న ఆలయ ప్రాంగణంలో దేవదాయ ధర్మదాయ అధికారుల పర్యవేక్షణలో ఉదయం 10.30గంటలకు నిర్వహించనున్నామని దేవస్థానం చైర్మన్ తాడిశెట్టి వెంకటేశ్వరరావు, ఆలయ అధికారి వీవీ ప్రసాదరావు శుక్రవారం ఓప్రకటనద్వారా తెలియజేశారు. ఆసక్తిగల వారు హుండీలెక్కింపులో పాల్గొనాలని కోరారు.

సమ సమాజ స్థాపన స్ఫూర్తి ప్రదాత ఫూలే

నందివాడ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): సమసమాజ స్థాపన స్ఫూర్తి ప్రదాత, చైతన్య మూర్తి ఫూలే చిత్రపటానికి శుక్రవారం రామాపురంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పూలమాల వేసి నివాళులర్పించారు. రావి వెంకటేశ్వరరావు, బూరగడ్డ ఎనివాసరావు, జగన్మోహనరావు, చాట్రగడ్డ రవి కుమార్, సన్యాసిరావుపాల్గొన్నారు.

గుడివాడ : బీసీ జనాభా దామాషా ప్రకారం జనగణన చేపట్టి బీసీలకు అన్నీ రాజకీయ పార్టీలు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు లాకా వెంగళరావు డిమాండ్ చేశారు. శుక్రవారం బీసీ సంఘం ఆధ్వర్యంలో మహాత్మాజ్యోతిరావు ఫూలే 135వ వర్ధంతిని రావులకొల్లు నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో స్థానిక ముగ్గుబజారు వద్ద గల జ్యోతిరావు, సావిత్రి ఫూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

గుడ్లవల్లేరు: గుడ్లవల్లేరు శ్రీసాయి విద్యానికేతన్ పాఠశాలలో నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు ఫూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.



ఫూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వెంగళరావు , తదితరులు

విద్యుత్‌కు అంతరాయం నేడు

నందివాడ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 29వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 10.30గంటల వరకు 220 కేవీ లింగవరం సబ్ స్టేషన్ వద్ద విద్యుత్ మరమ్మతుల కారణంగా 33/11 కేవీ, నందివాడ 33/11కేవీ, దొండపాడు 33/11 కేవీ, మోటూరు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ.బి.శ్రీనివాసరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

ద్విచక్రవాహనం చోరీ

గుడివాడ : స్థానిక ఇందిరానగర్‌కాలనీకి చెందిన జువ్వనపూడి డానియేలు నవిన్ గురువారం రాత్రి తన ఇంటి వద్ద ఏపీ 39ఆర్ఎస్ 1555 ద్విచక్రవాహనాన్ని పార్కు చేశాడు, ఉదయం లేచిచూస్తే కనిపించలేదు. దీంతో వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ హెడ్‌కానిస్టేబుల్ శంకర్ తెలిపారు.

8మంది రౌడీషీటర్లకు బైండోవర్

గుడివాడ : సత్ప్రవర్తన నిమిత్తం 8మంది రౌడీషీటర్లను శుక్రవారం తహసీల్దార్ కిరణ్ ఎదుట బైండోవర్ చేసినట్లు వన్‌టౌన్ సీఐ కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.

బాలిక కనిపించడం లేదని ఫిర్యాదు

గుడివాడ : స్థానిక పెద్దవీధికి చెందిన బాలిక కనిపించకుండాపోయిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. శుక్రవారం ఉదయం 9.30కు టిఫిన్ తెచ్చుకునేందుకు బయటకు వెళ్లిన బాలిక ఎంతసేపటికి తిరిగి రాకపోవడంతో తల్లిదండ్రులు కంగారుపడ్డారు. బంధువుల, స్నేహితుల ఇళ్ల వద్ద వెతికినా ఎటువంటి ఫలితం లేదు. దీంతో బాలిక తల్లి మావుళ్లమ్మ వన్‌టౌన్ పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసి , దర్యాప్తు చేస్తున్నట్లు వన్‌టౌన్ ఎస్సై వై.వి.వి సత్యనారాయణ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యాపారికి గాయాలు

గుడివాడ : స్థానిక బంటుమిల్లి రోడ్డులోని మియాఖాన్ మసీదు వద్ద సైకిల్‌పై వెళుతున్న ఇస్మాయిల్ ఖాన్‌ను ఏపీ 16 బీజెడ్ 6963 ద్విచక్ర వాహనం వెనుక నుంచి వేగంగా ఢీకొంది. దీంతో ఇస్మాయిల్‌ఖాన్ తలకు తీవ్రగాయమైంది. స్థానికులు చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు వన్‌టౌన్ హెడ్ కానిస్టేబుల్ శంకర్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి దినపత్రికలో ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్) కోసం సంప్రదించాల్సిన నెంబర్లు
✆ 99854 09737, 99854 11610

ఆంధ్రజ్యోతి దినపత్రిక కావాల్సిన వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు
✆ సర్క్యులేషన్ మేనేజర్ 9985411604,
డీజీఎం : 9885821929, జీఎం : 99854 11234

ఆంధ్రజ్యోతి
డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-259782

ప్లాటు అమ్మకం
» తాడిగడప సెంటర్‌లో, బందరు రోడ్డును ఆనుకొని 4వ ఇల్లు 960 Sft తూర్పు ఫేసింగ్ డబుల్ బెడ్‌రూమ్ ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర: సెల్: 93999 96959
AJB-259814

స్థలం అమ్మకం
» విజయవాడ, పాత 5వ రూట్, ఐటీఐ కాలేజీ బ్యాక్ సైడ్ దక్షిణ ఫేసింగ్ 293 గజాలు గల స్థలం అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర. సెల్ : 93934 75164, 93999 96959
AJB-259817

రియల్ ఎస్టేట్.. ఆఫర్
■ గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్‌లో సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లు అమ్మకానికి ! 12సం॥ అద్దె గ్యారంటీతో మీ పెట్టుబడికి భద్రత.. 12 నెలల అద్దె అడ్వాన్స్ మరియు ప్రతి రెండు సం॥లకు 10% అద్దె పెరుగదల పక్కా ! బ్యాంక్ లోన్ సదుపాయం. ఇది కేవలం ఇల్లుకాదు - గ్యారెంటీ ఆదాయ మార్గం సంప్ర॥ మానస సెల్ 89774 58385.
AJO-0268072

LEASE
» విజయవాడ, ఓల్డ్ 5 నెంబర్ బస్సు రోడ్డులో, అన్నీ సదుపాయాలతో ప్రస్తుతం నడుపుతున్న ఫార్మసీ ని Lease కి ఇవ్వబడును. సంప్ర : 98488 85659
AJB-259819

WANTED
» మచిలీపట్నం, బైపాస్‌రోడ్ లోని కృష్ణవేణి ITI కాలేజీలో పనిచేయుటకు B.Tech ఎలక్ట్రికల్ / ఎలక్ట్రానిక్స్ / మెకానికల్ / కంప్యూటర్ సైన్స్ చదివిన వారు కావలెను. కాలేజి ఆవరణలో ఉచిత వసతి కలదు. 98486 79360
AJB-235692

» మా SF సర్వీస్ నందు పనిచేయుటకు, నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల ఏరియాల్లో సేల్స్ బాయ్స్ కావలెను. జీతం: 15,000/-, TA/DA, Age:19y-24y, Q:10th/ఇంటర్ పాస్/ఫెయిల్, ఇంస్టెటివ్స్. ✆ 93470 90425, 95421 51777
AJB-259818

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా సమ్మింపబడిన /క్లెయిమ్స్‌కు, ఇట్టి వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5%
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
రూ॥ 220/-
కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?

మీ కుటుంబ సభ్యులలో
మీ బంధుమిత్రులలో
మీ సహోద్యోగులలో
ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా?
అయితే వారికి తీపి గుర్తుగా
'ఆంధ్రజ్యోతి' ద్వారా అందించండి
ఆత్మీయ శుభాకాంక్షలు



ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.

అందిస్తోంది

25% డిస్కౌంట్ సిటీ / జిల్లా ప్రకటనలకు
15% డిస్కౌంట్ జోన్ ప్రకటనలకు

మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737

బ్రాయిలర్ ధరలు



అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	127, 136, 147
చికెన్ విత్ స్కిన్	240
చికెన్ స్కిన్‌లెస్	250

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ. 640

క్రికెటర్ మాగంటి ధన్విన్‌కు అభినందన

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): నగరానికి చెందిన మాగంటి ధన్విన్ అండర్-16 ఆంధ్రా క్రికెట్ టీమ్‌కు ఎంపికయ్యాడు. శుక్రవారం ఆయనను మంత్రి కొల్లు రవీంద్ర అభినందించారు. భవిష్యత్తులో భారత జట్టులో స్థానం సంపాదించాలని మంత్రి ఆకాంక్షించారు.



ధన్విన్‌కు స్వీటు తినిపిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

అవనిగడ్డ, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బీసీ, ఎస్సీ నివాస ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నట్లు ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. శుక్రవారం 8వ వార్డులో నేరెళ్లపాలెం బస్టాప్ వద్ద నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ సీఎస్ఆర్ నిధులు రూ.65 లక్షలతో రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ పర్యవేక్షణలో నూతనంగా నిర్మించిన మల్టీ పర్పస్ కమ్యూనిటీ హాల్‌ను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, మండలి వెంకట్రామ్, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.



శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి, ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్

పట్టాభి స్మారక భవనం నిర్మించి తీరుతాం

• ఎంపీ వల్లభనేని బాలశౌరి

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్రాబ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనాన్ని ఎన్ని అవరోధాలు వచ్చినా నిర్మించి తీరుతామని ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. శుక్రవారం ఎంపీని క్యాంపు కార్యాలయంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి.ఫణికుమార్ కలిశారు. బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా అందించే పథకాలను ఎంపీ బాలశౌరికి వివరించారు. త్వరలో పట్టాభి స్మారక భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని ఎంపీ తెలిపారు. భవనానికి కావలసిన నిధులను యూనియన్ బ్యాంకు విడుదల చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. పట్టాభి స్మారక భవన నిర్మాణంపై కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చించామన్నారు. హైకోర్టు తీర్పును గౌరవిస్తూ వైసీపీ కార్పొరేటర్లు ఇప్పటికైనా కౌన్సిల్ సమావేశంలో పట్టాభి స్మారక భవనానికి ఎన్వోసీ ఇవ్వాలని, లేని పక్షంలో ప్రభుత్వమే ఇస్తుందని తెలిపారు. జిల్లాలో బ్రాహ్మణులకు ఏ సమస్య వచ్చినా తాను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, బ్రాహ్మణ సేవా సంఘ నాయకులు మోపర్తి సుబ్రహ్మణ్యం, కానుకొలను ఫణికిరణ్‌శర్మ, వేమూరి నాగసాయి, నిమ్మగడ్డ శ్రీధర్, కృష్ణయ్య, జనసేన నాయకుడు రాము తదితరులు పాల్గొన్నారు. కాగా 8 మందికి ఎంపీ రూ.5 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులను అందజేశారు.

బార్ అసోసియేషన్ భవన మరమ్మతులకు ప్రతిపాదనలు

బార్ అసోసియేషన్ భవనాల మరమ్మతులకు గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా సంస్థ సీఎస్ఆర్ నిధుల కింద రూ. 20 లక్షలు మంజూరు చేసేందుకు ప్రతిపాదనలు పంపినట్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పోతురాజుకు శుక్రవారం ఎంపీ వల్లభనేని బాలశౌరి తెలిపారు. మచిలీపట్నంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బాలశౌరిని పోతురాజు కలిశారు. బార్ అసోసియేషన్ సమస్యలపై చర్చించారు.

రోడ్లపై ఆరబోసిన ధాన్యం మిల్లులకు తరలింపు

• తుఫాను హెచ్చరికల నేపథ్యంలో తేమశాతం 22, 23 ఉన్నా కొనుగోలు
• జేసీ నవీన్ ఆదేశాలతో నాలుగు వేల బస్తాల సేకరణ

చల్లపల్లి, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): తుఫాను హెచ్చరికల నేపథ్యంలో జేసీ నవీన్ ఆదేశాలతో తహసీల్దార్ డి.వనజాక్షి ఆధ్వర్యంలో అధికారులు రోడ్లపై ఆరబోసిన ధాన్యాన్ని మిల్లులకు తరలించారు. తేమశాతం పరిశీలించి ఆన్‌లైన్‌లో ట్రక్ షీట్ జనరేట్ చేయించి తరలించారు. వెలివోలు, పుచ్చగడ్డ, వక్కలగడ్డ, లక్ష్మీపురం, మాజేరు గ్రామాల్లో తహసీల్దార్ డి.వనజాక్షి పర్యటించారు. రోడ్లపై ఆరబోసిన ధాన్యం పరిశీలించి రైతులతో మాట్లాడారు. 22, 23 తేమశాతం వరకు ఉన్న ధాన్యాన్ని ట్రాక్టర్లను, లారీలను పిలిపించి బస్తాలను లోడుచేయించి మిల్లులకు తరలించారు. ధాన్యం కొనుగోలు కోసం సిద్ధంగా ఉంచిన వాహనాలతోపాటు మిల్లర్ల సహాయంతో అదనంగా వాహనాలు రప్పించారు. శుక్రవారం నాలుగు వేల బస్తాలు కొనుగోలు చేసినట్లు తహసీల్దార్ తెలిపారు. వీఆర్వోలు పరిశ కిరణ్‌కుమార్, ప్రతిమ, ముదునూరి అమలేశ్వరరావు, సీఈవోలు చక్రపాణి, నాగేశ్వరరావు, వెంకటేష్‌తోపాటు వీఆర్వోలు, సొసైటీల సీఈవోలు పాల్గొన్నారు. ధాన్యం తరలింపులో ఇబ్బందులు ఉన్నా, గోనెసంచులు కావాలన్నా, వాహనాలు అవసరమైనా తహసీల్దార్-99086 64610కు ఫోన్‌చేసి సంప్రదించాలని సూచించారు.



మాజేరులో ధాన్యం తరలింపుపై వీఆర్వో, సొసైటీ సీఈవోలతో మాట్లాడుతున్న తహసీల్దార్ డి.వనజాక్షి

నియోజకవర్గంలో 11,141 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

చల్లపల్లి: నియోజకవర్గంలో ఇప్పటివరకు 11వేల 141 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు రూ.26కోట్ల 39లక్షల 63వేల 713లు చెల్లించినట్లు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఆయన చల్లపల్లిలో ధాన్యం కొనుగోళ్లను పరిశీలించారు. జాతీయ రహదారిపై ధాన్యం ఆరబెట్టుకుంటున్న రైతులతో మాట్లాడి ధాన్యం విక్రయాలపై అడిగి తెలుసుకున్నారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో ఆరబెట్టిన ధాన్యం మిల్లులకు తరలించే ప్రక్రియ వేగవంతంగా జరుగుతోందని చెప్పారు. మండలి వెంకట్రామ్ పాల్గొన్నారు.



చల్లపల్లిలో రైతులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



గురువిందగుంటలో ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్

గోనె సంచులు సిద్ధంగా ఉంచుకోండి

• అధికారులకు ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆదేశం

పెడన రూరల్, నవంబరు 28(ఆంధ్రజ్యోతి): కోతలు ముమ్మరంగా సాగుతున్నందున కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం వేగంగా సేకరించేందుకు గోనె సంచులను సిద్ధంగా ఉంచుకోవాలని వ్యవసాయాధికారులను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ ఆదేశించారు. గురివిందగుంట గ్రామంలో రైతన్నా.. మీ కోసం కార్యక్రమంలో భాగంగా కూటమి నాయకులు, జడ్పీటీసీ అర్జా నగేష్‌తో కలిసి ధాన్యం రాశులను ఆయన పరిశీలించారు. మండలంలో ఇప్పటి వరకు 13 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. ఏవో ఎస్.జెన్ని, సర్పంచ్ పుప్పాల స్వరూపరాణి, శీరం ప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

పక్వానికి రాకుండా వరి కోతలు కోయొద్దు

ఘంటసాల: తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో రైతులు తొందరపడి పక్వానికి రాకుండా వరి కోతలు కోయొద్దని ఏవో డి.అనూష తెలిపారు. కొడాలిలో రైతన్నా..మీ కోసం కార్యక్రమాన్ని నిర్వహించి రైతులతో మాట్లాడారు. హడావుడిగా యంత్రాలతో కోతలు కోస్తున్నారని, తేమ శాతం అధికంగా ఉంటే నష్టపోయే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయశాఖ సూచనలు పాటించి వాతావరణ పరిస్థితి మారే వరకు కోతలు వాయిదా వేసుకోవాలని, కోసిన పంటను కాపాడుకోవాలని సూచించారు.

పైడమ్మ జాతర రోజుల్లో పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి

• శానిటరీ సెక్రటరీలకు చైర్‌పర్సన్ కటకం నాగకుమారి ఆదేశం

పెడన, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): డిసెంబరు 4 నుంచి 14 వరకు నిర్వహించే పైడమ్మ జాతరకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా పట్టణంలో ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం నిర్వహించాలని చైర్‌పర్సన్ కటకం నాగకుమారి ఆదేశించారు. పైడమ్మ జాతర నేపథ్యంలో ఆమె తన చాంబర్‌లో శానిటరీ, ఎమినిటీ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఉత్సవ ప్రాంగణాన్ని రోజూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. వైస్‌చైర్మన్ ఎండీ ఖాజా, సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, ఇన్‌చార్జి కమిషనర్ కాగిత సీతారామాంజనేయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు

బందరు పోర్టుతో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు

• ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బందరు పోర్టు నిర్మాణం త్వరలో పూర్తవుతుందని, పోర్టుతో పాటు పలు అనుబంధ పరిశ్రమలు నెలకొల్పబోతున్నారని, దీని వల్ల వేలాది మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు అన్నారు. హిందూ కళాశాలలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్‌మేళాను ఆయన ప్రారంభించారు. మచిలీపట్నంను జాబ్‌హబ్‌గా మార్చేందుకు పలు కార్పొరేట్ సంస్థలు ముందుకు వస్తున్నాయన్నారు. మెప్మా పీడీ సాయిబాబు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి గోపీచంద్, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి.ఫణికుమార్, టీడీపీ నాయకుడు వెంకటస్వామి, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కుటుంబరావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, మెప్మా ఏవో డి.వి. జగదీష్ మాట్లాడారు. జాబ్‌మేళాలో 500 మంది హాజరు కాగా 203 మందికి నియామకపత్రాలు అందజేశారు.

పార్టీకి వెన్నుదన్నుగా ఉండండి

• తెలుగు మహిళలతో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): మహిళల్లో నాయకత్వం పెంపొందించేందుకు సీఎం చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని, తెలుగు మహిళలు పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులను గెలిపించాలని ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు పిలుపునిచ్చారు. శుక్రవారం కొనకళ్లను ఆయన ఇంటి వద్ద నూతనంగా నియమితులైన తెలుగు మహిళ నగర అధ్యక్షురాలు వేమూరి శ్రీదేవి, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు నారగాని వాణి, కార్పొరేటర్ అన్నం ఆనంద్ తదితరులు కలిశారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ల బుల్లయ్య పాల్గొన్నారు.

పోస్టల్ సేవలు ప్రజలకు మరింత చేరువ చేయండి

• ఉద్యోగులతో పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ కె. సంతోష్

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): పోస్టల్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పోస్టల్ ఉద్యోగులు కీలకపాత్ర వహించాలని పోస్టల్ సర్వీసెస్ డైరెక్టర్ కె.సంతోష్ అన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో శుక్రవారం పోస్టల్ ఇన్సూరెన్స్ డ్రైవ్‌లో ఎక్కువ ప్రీమియంలు అందించిన 91 మందికి ఆయన అవార్డులు అందించారు. సూపరింటెండెంట్ బి. శ్రీనివాసరావు, అవనిగడ్డ అసిస్టెంట్ సూపరింటెండెంట్ టి. నాగరాజు, పామర్రు సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ జి.వి.బెనర్జీ, మచిలీపట్నం సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్ కె.వి.కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఫైలేరియా నిర్ధారణ పరీక్షలు

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ఫైలేరియా(బోదకాలు) వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డీఎంహెచ్‌వో పి.యుగంధర్ అన్నారు. శుక్రవారం వర్రెగూడెం అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్ వైదేహి ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. దోమలు పెరగకుండా మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. నూరుద్దీన్‌పేట 1, 2 సచివాలయాల్లో 300 మంది వద్ద రక్తనమూనాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాఘవేంద్రరావు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

స్త్రీ విద్యకు ఆద్యుడు పూలే



కేయూలో పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ కూన రాంజీ



ఎల్ఐసీ కార్యాలయం వద్ద ఓబీసీ ఉద్యోగ సంఘ నాయకులు



అవనిగడ్డ టీడీపీ కార్యాలయంలో నేతలు

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి) : స్త్రీ విద్యకు ఆద్యుడు మహాత్మా జ్యోతీరావు పూలే అని కేయూ వీసీ కూన రాంజీ అన్నారు. పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం విశ్వవిద్యాలయంలో పూలే చిత్రపటానికి ఉపకులపతి కూన రాంజీ, రిజిస్ట్రార్ ఉష, రెక్టార్ బసవేశ్వరరావు నివాళులర్పించారు. ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ రాంబాబు, అసిస్టెంట్ ప్రొఫెసర్ దుర్గాప్రసాద్, శాంతికృప, కవిత, రామాంజనేయులు పాల్గొన్నారు. వలందపాలెంలో, ఎల్ఐసీ కార్యాలయం వద్ద పూలే విగ్రహాలకు వివిధ సంఘాల నాయకులు నివాళులర్పించారు. ఎల్ఐసీ ఉద్యోగుల సంఘ నాయకులు, పట్టణ పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ కొడాలి శర్మ, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బూర సుబ్రహ్మణ్యం, ఎస్సీ నాయకులు కొడమంచిలి చంద్రశేఖర్, డి. సుబ్బారావు, అరిగెల సురేష్‌కుమార్, గంద్రపు శ్రీను, సీఐటీయూ నాయకుడు చిరువోలు జయరావు పాల్గొన్నారు.

ఘంటసాల: కొడాలిలో పూలే చిత్రపటానికి గ్రామస్థులతో కలిసి టీడీపీ నాయకుడు వీరంకి నాగరాజు నివాళులర్పించారు.

చల్లపల్లి: చంద్ర రాజేశ్వరరావు వికాసకేంద్రంలో పూలే వర్ధంతిని నిర్వహించారు. సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అడ్డాడ ప్రసాద్‌బాబు, విశ్రాంత ఈవోఆర్డీ దాసి సీతారామరాజు, వార్డుసభ్యుడు మీర్ రిజ్వాన్, ప్రజాసంఘాల నేతలు నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, బుల్లా కిషోర్, బత్తుల ప్రసాద్, ఉప్పల సాంబశివరావు, అల్లూరి బాబూరావు, బళ్లా మధుసూదనరావు, జగ్గవరపు బాబూరావు, సిద్దాబత్తుల వాసు తదితరులు పాల్గొన్నారు.



చల్లపల్లిలో నివాళులర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

టీడీపీ కార్యాలయంలో..

అవనిగడ్డ: టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. బండే కనకదుర్గ, విశ్వనాథపల్లి పాప, మోర్ల జయలక్ష్మి, సీతామహాలక్ష్మి, బండే రాఘవ, పరుచూరి దుర్గా ప్రసాద్, ఘంటసాల రాజమోహనరావు, మండలి రామ్మోహనరావు, అడపా శ్రీను, ముళ్లపూడి శ్రీనివాసరావు, కొండవీటి గోవిందు, మైల హరిబాబు, నాగిడి రాంబాబు, మెగావత్తు గోపి, చెన్ను బాబురావు, తాడేపల్లి రంగనాథ్, కొల్లూరి ఇమ్మానియేలు, చెన్నగిరి అయ్యప్ప, కొల్లూరి వాసు, కమ్మిలి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

బ్యానర్ వివాదంలో ఇరువర్గాలపై కేసులు

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): బస్టాండ్ సెంటర్‌లో వివాదాలకు దారి తీసిన బ్యానర్ కేసులో ఇరువర్గాలపై పోలీసులు కేసులు నమోదు చేసి శుక్రవారం కోర్టుకు హాజరు పరిచారు. చిలకలపూడి సీఐ నబి అందించిన వివరాలిలా ఉన్నాయి. 'అనుమతి లేకుండా బ్యానర్‌ను వేలాడదీసిన బొంతు అజయ్, బొమ్మిడి విజయ్, వై.చైతన్య, గుంటూరు మహేష్‌లపై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచాం. బ్యానర్‌పై అసభ్యంగా సోషల్ మీడియాలో పోస్టు చేసిన మాదిరెడ్డి విజయ్‌పై కేసు నమోదు చేసి కోర్టుకు హాజరుపరిచాం. వీరందరినీ సొంతపూచీకత్తుపై విడుదల చేశారు.' అని సీఐ తెలిపారు.

నేడు ప్రజా దర్బార్

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): టీడీపీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించనున్నట్టు పార్టీ సీనియర్ నాయకుడు గొర్రెపాటి గోపీచంద్ తెలిపారు. మంత్రి కొల్లు రవీంద్ర ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరిస్తారన్నారు. అనంతరం 12 గంటలకు పార్టీ కార్యకర్తలతో సమావేశం జరుగుతుందని, 3 గంటలకు నూతనంగా ఎన్నికయిన దేవాలయాలు, బ్యాంకు డైరెక్టర్ల సమావేశం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

అవనిగడ్డ టీడీపీ కార్యాలయంలో..

అవనిగడ్డ: టీడీపీ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు శనివారం పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గ పార్టీ కార్యాలయం తెలిపింది. ఉదయం 10.30 గంటల నుంచి నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు అర్జీలు తీసుకుంటారని పేర్కొంది.

క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): క్యాన్సర్‌తో బాధపడుతున్న బైలపాటి హర్షవర్ధన్‌బాబుకు బార్ అసోసియేషన్ నాయకులు రూ.32 వేల సాయం అందజేశారు. బార్ అసోసియేషన్ హాలులో శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు దివి పోతురాజుతో పాటు ఉపాధ్యక్షుడు రెడ్రౌతు రమణ, కార్యదర్శి శాయన సుధాకర్, సీనియర్ న్యాయవాది మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.



సీఈగా పదోన్నతిపై వెళుతున్న ఎస్ఈ సత్యానందంను సత్కరిస్తున్న కలెక్టర్ బాలాజీ

సత్యానందం సేవలు నిరుపమానం

మచిలీపట్నం టౌన్, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వైపరీత్యాల సమయంలో సత్యానందం అమూల్యమైన సేవలు అందించారని కలెక్టర్ డీకే బాలాజీ అన్నారు. సీఈగా పదోన్నతిపై వెళ్తున్న ఎస్ఈ సత్యానందంను శుక్రవారం కలెక్టరేట్ సమావేశపు హాలులో కలెక్టర్ అభినందించారు. పీఎం సూర్యఘర్ పథకంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేందుకు సత్యానందం కృషి చేశారన్నారు. మొంథా తుపాను వల్ల కూలిన విద్యుత్ స్తంభాలను త్వరితగతిన పునరుద్ధరించారన్నారు. డీఆర్వో కె చంద్రశేఖర్, కేఆర్ఆర్‌సీఎస్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, హౌసింగ్ జిల్లా అధికారి పోతురాజు, పంచాయతీరాజ్ ఎస్ఈ రమణారావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సోమశేఖర్, డీఎస్‌వో మోహనబాబు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి యుగంధర్, డీఈవో పీవీజే రామారావు, జిల్లా ఉద్యానవన శాఖాధికారి జె.జ్యోతి పాల్గొన్నారు.

టీడీపీ నేత సింగం బాపిచ్చకు నివాళి

కోడూరు, నవంబరు 28 (ఆంధ్రజ్యోతి): టీడీపీ నేత సింగం సుబ్రహ్మణ్యం(బాపిచ్చ) గురువారం గుండెపోటుకు గురై శస్త్రచికిత్స చేస్తుండగా మృతి చెందారు. శుక్రవారం ఆయన మృతదేహానికి టీడీపీ మండల నాయకులు నివాళులర్పించారు. పార్టీకి అంకితభావంతో పని చేసిన సుబ్రహ్మణ్యం మృతి టీడీపీకి తీరని లోటు అన్నారు. మాజీ ఎంపీపీ మాచర్ల భీమయ్య, పిల్లి మల్లికార్జునరావు, కడవకొల్లు నాంచారయ్య, కొక్కిలిగడ్డ జాన్ విల్సన్, పరిశె నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

(దేవదాయ - ధర్మదాయ శాఖ)
శ్రీరామాలయం, సీతనపల్లి,కృత్తివెన్ను మండలం,కృష్ణాజిల్లా
షాపులు అద్దె లైసెన్స్ టెండర్ (కం) బహిరంగ వేలం ప్రకటన

కృష్ణాజిల్లా, కృత్తివెన్ను మండలం మరియు సీతనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ రామాలయం (శ్రీకోదండ రామాలయం) దేవస్థానమునకు ఈ క్రింది షెడ్యూల్ ప్రకారము సితనపల్లి గ్రామంలో కుమ్మరకుంటలో శ్రీ కోదండరామా కాంప్లెక్స్ నందు 4 షాపులు (18X12 సైజు ఒక్కొక్క షాపు) 3 సంllరాలు అనగా ది.01-01-2026 నుండి ది.31-12-2028 వరకు కాలపరిమితికి అద్దె లైసెన్సు నిమిత్తం సదరు షాపుల వద్ద ది.12-12-2025 తేదీ శుక్రవారం ఉదయం గంll 11-00లకు GO.MS No. 426 Revenue (ENDOWMENTS-1) Department dt. 09-11-2015 అనుసరించి షాపులు అద్దె లైసెన్స్ టెండర్ (కం) బహిరంగ వేలం డిపార్ట్‌మెంట్ అధికారుల పరివేక్షణలో నిర్వహించబడును.

షెడ్యూల్

వ.నెం.	గ్రామం పేరు	వీధి / ప్రదేశం పేరు	మండలం పేరు	ఆర్.యస్.నెం.	షాపు నెం.	విస్తీర్ణం	ధరావతు రూ.
1	సీతనపల్లి	కుమ్మరికుంట	కృత్తివెన్ను	130/4	1	18.2 x 12.4= 225 చ.అ.	20,000/-
2	సీతనపల్లి	కుమ్మరికుంట	కృత్తివెన్ను	130/4	2	18.2 x 12.2= 222 చ.అ.	20,000/-
3	సీతనపల్లి	కుమ్మరికుంట	కృత్తివెన్ను	130/4	3	18.2 x 12.1= 220 చ.అ.	20,000/-
4	సీతనపల్లి	కుమ్మరికుంట	కృత్తివెన్ను	130/4	4	18.2 x 12.1= 220 చ.అ.	20,000/-

ఆసక్తి గలవారు పైన పేర్కొన్న ధరావత్తుతో పాటు రూ.2,00,000/- లు కిమ్మత్తు గల స్థిరాస్థి దస్తావేజుల రూపంలో గానీ, నగదు రూపంలో గానీ, హామీగా చెల్లించి పాటలో పాల్గొనవలెను. మిగిలిన పాట షరతులకు కృత్తివెన్ను గ్రూపు దేవాలయముల కార్యనిర్వహణాధికారివారి కార్యాలయం పనిచేయు వేళల యందు లేదా ఈవో సెల్ నెం.9866631608 కు ఫోన్ ద్వారా గానీ, సంప్రదించవలెను.

సీతనపల్లి
ది.28-11-2025

సం/- శింగనపల్లి శ్రీనివాసరావు
కార్యనిర్వాహణాధికారి, సెల్ నెం.9866631608

ఆంధ్రజ్యోతి డైలీ క్లాసిఫైడ్స్ DAILY CLASSIFIEDS

GOLD FINANCE
» బంగారం కొనబడును, బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకు తీసుకుంటాం. (స్పాట్ క్యాష్) సంప్ర : 88024 89999
AJB-259782

ప్లాటు అమ్మకం
» తాడిగడప సెంటర్‌లో, బందరు రోడ్డును ఆనుకొని 4వ ఇల్లు 960 Sft తూర్పు ఫేసింగ్ డబుల్ బెడ్‌రూమ్ ప్లాటు అమ్మకమునకు కలదు. సంప్ర: సెల్: 93999 96959
AJB-259814

స్థలం అమ్మకం
» విజయవాడ, పాత 5వ రూట్, ఐటిఐ కాలేజీ బ్యాక్ సైడ్ దక్షిణ ఫేసింగ్ 293 గజాలు గల స్థలం అన్ని సౌకర్యాలతో అమ్మకం. సంప్ర. సెల్ : 93934 75164, 93999 96959
AJB-259817

రియల్ ఎస్టేట్.. ఆఫర్
గుంటూరు ఇన్నర్‌రింగ్ రోడ్‌లో సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్ ఫ్లాట్‌లు అమ్మకానికి ! 12సంll అద్దె గ్యారంటీతో మీ పెట్టుబడికి భద్రత.. 12 నెలల అద్దె అడ్వాన్స్ మరియు ప్రతి రెండు సంllలకు 10% అద్దె పెరుగుదల పక్కా ! బ్యాంక్ లోన్ సదుపాయం. ఇది కేవలం ఇల్లుకాదు - గ్యారెంటీ ఆదాయ మార్గం సంప్రll మానస సెల్: 89774 58385.
AJO-0268072

LEASE
» విజయవాడ, ఓల్డ్ 5 నెంబర్ బస్సు రోడ్డులో, అన్నీ సదుపాయాలతో ప్రస్తుతం నడుపుతున్న ఫార్మసీ ని Lease కి ఇవ్వబడును. సంప్ర : 98488 85659
AJB-259819

WANTED
» మచిలీపట్నం, బైపాస్‌రోడ్ లోని కృష్ణవేణి ITI కాలేజిలో పనిచేయుటకు B.Tech ఎలక్ట్రికల్ / ఎలక్ట్రానిక్స్ / మెకానికల్ / కంప్యూటర్ సైన్స్ చదివిన వారు కావలెను. కాలేజి ఆవరణలో ఉచిత వసతి కలదు. 98486 79360
AJB-235692
» మా SF సర్వీస్ నందు పనిచేయుటకు, నందిగామ, జగ్గయ్యపేట, కంచికచర్ల ఏరియాల్లో సేల్స్ బాయ్స్ కావలెను. జీతం: 15,000/-, TA/DA, Age:19y-24y, Q:10th/ఇంటర్ పాస్/ఫెయిల్, ఇన్సెంటివ్స్. ✆ 93470 90425, 95421 51777
AJB-259818

పాఠకులకు ముఖ్య గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
ప్రతి అవసరానికి - వేగవంతమైన ఫలితం
GST 5% Extra
REAL ESTATE | SITUATION VACANT | TO LET | AUTOMOTIVE | COMPUTERS | HEALTH CARE | EDUCATION | ENTERTAINMENT
బ్లాక్ & వైట్ 4 లైన్ల ప్రకటన రూ॥ 220/- ప్రతి అదనపు లైనుకు రూ. 45/- కలర్ 30% EXTRA
మచిలీపట్నం : 99854 11610, గుడివాడ : 99854 09737, చల్లపల్లి : 99854 11331, మైలవరం : 99854 00421, నందిగామ : 99854 11620, నూజివీడు : 99854 02464, తిరువూరు : 99854 09207, ఉయ్యూరు, పామర్రు : 99854 09737

పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేయాలనుకుంటున్నారా...?



మీ కుటుంబ సభ్యులలో
మీ బంధుమిత్రులలో
మీ సహోద్యోగులలో
ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా?
అయితే వారికి తీపి గుర్తుగా
'ఆంధ్రజ్యోతి' ద్వారా అందించండి
ఆత్మీయ శుభాకాంక్షలు
GST 5% Extra
ఆంధ్రజ్యోతి
ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, సర్వే నెం. 70/1 & 2, వెదురుపావులూరు, ముస్తాబాద, గన్నవరం మండలం, కృష్ణాజిల్లా.
అందిస్తోంది
సిటీ / జిల్లా ప్రకటనలకు 25% డిస్కౌంట్
జోన్ ప్రకటనలకు 15% డిస్కౌంట్
మచిలీపట్నం, పెడన : 99854 11610,
చల్లపల్లి : 99854 11331, గుడివాడ : 99854 09737,
ఉయ్యూరు, పామర్రు : 99854 09737